## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:07 | మంగళవారం సెప్టెంబర్ 22,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఓటరు జాబితాలో పేరు అంశం..

### సోనియా గాంధీకి మళ్లీ చిక్కులు

- ఓటరు జాబితాలో పేరు అంశంలో సోనియాకు మళ్లీ చిక్కులు
- 1980లో ఓటర్‌గా నమోదు చేసుకున్నారని ఆరోపణ
- 1983లో భారత పౌరసత్వం పొందినట్లు పిటిషన్‌లో పేర్కొనడం
- ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పిటిషనర్ విజ్ఞప్తి



2లో

## సచివాలయం పనిచేయడానికే..

### సముద్రాన్ని చూస్తూ కూర్చోవడానికి కాదు!



2లో

## పశ్చిమాసియా ఉద్రిక్తం..

### ఇరాన్‌లో 'కోడ్ 100' అమల్లోకి..!



2లో

## సింగరేణి స్థలాల్లో స్థిర నివాసం ఉన్నవారికి పట్టాలు: శ్రీధర్‌బాబు



సింగరేణి స్థలాల్లో నివసించేవారికి పట్టాలు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు గోదావరిఖని, మంచిర్యాల,

## ప్రజాపాలనలో లాభాల శిఖరానికి ఏపీఎచ్ఎంఈఎల్



2లో

మూడేళ్లలో రూ.34.20 కోట్ల నికర లాభం
2025-26లోనే రికార్డు స్థాయిలో రూ.23.33 కోట్ల లాభాలు
మూసివేత అంచుల నుంచి జాతీయస్థాయి సంస్థగా ఎదిగే దిశగా అడుగులు
సింగరేణి నిర్వహణ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో కొత్త ఉత్సాహం
ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో విస్తరణ చర్యలు



## రూ.4.50 కోట్ల కరెన్సీ నోట్లతో గణేశుడికి అలంకరణ

నందిగామ గ్రామీణం: ఎన్టీఆర్ జిల్లా నందిగామ వాసవి మార్కెట్‌లో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన మండపంలో గణపతికి సోమవారం రూ.4.50 కోట్ల కరెన్సీ నోట్లతో అలంకరణ చేశారు. గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కొత్త కరెన్సీ నోట్లతో అలంకరించారు. దీంతో గణేశుడిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు.

## ఎన్నికలు జరగని 58 గ్రామపంచాయతీలకు

# గుడ్‌న్యూస్..

2లో

### మంత్రి సీతక్క చొరవతో రూ.33 కోట్లు నిధులు విడుదల...

## బీఆర్ఎస్ శ్రేణుల అణచివేతకు రేవంత్ సర్కార్ కుట్ర: కేటీఆర్



2లో

## జూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణం:

- జూరాల నీటి సమస్యకు బీఆర్ఎస్సే కారణమని జూపల్లి
- అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదని ప్రశ్న
- రిజర్వాయర్లు లేక నీటి నిల్వ సాధ్యం కాలేదని వ్యాఖ్య
- గూడెందొడ్డి రిజర్వాయర్‌కు రూ.15 టీఎంసీల సామర్థ్యం
- రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు ఇచ్చామని వెల్లడి
- కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 43 శాతం వరకు పెరిగిందని వ్యాఖ్య
- నీటి కేటాయింపుల్లో రాజీపడబోమని స్పష్టం
- వచ్చే సీజన్‌లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు



2లో






## ద్వారకాతిరుమల ఆలయంలో మూడు నెలల బదిలీ నిబంధన

ద్వారకాతిరుమల ఆలయంలో మూడు నెలల బదిలీ నిబంధన గాలికి

నిబంధనలు కాగితాలకే పరిమితమా?

ఏళ్ల తరబడి ఒకే స్థానంలో విధులు ఎలా?

02




## ఏపీలో జూనియర్ డాక్టర్ల స్టైపెండ్ పెంపు

అమరావతి: జూనియర్ డాక్టర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. స్టైపెండ్ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎంబీబీఎస్, బీడీఎస్ విద్యార్థులకు 10 శాతం, పీజీ వైద్య విద్యార్థులకు 5 శాతం, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థులకు 3.5 శాతం స్టైపెండ్ పెంచింది. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై రూ.34.08 కోట్ల అదనపు భారం పడనుంది.



# కేఎల్ఐ ద్వారా డిండికి నీరందించి,పంటలను కాపాడాలి:-బిజెపి

## తహసీల్దార్,నీటిపారుదల శాఖ డీఈకి డిండి బీజేపీ వినతి





**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 21: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో సాగు చేస్తున్న సుమారు 12 వేల ఎకరాల వరి పంటను కాపాడేందుకు కేఎల్ఐ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ప్రాజెక్టులోకి నీటిని తరలించాలని కోరుతూ డిండి బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మండల అధ్యక్షులు సింకారు సైదాజీ ఆధ్వర్యంలో డిండి తహసీల్దార్ శ్రీ హన్మంతు శ్రీనివాస్ గౌడ్,నీటిపారుదల శాఖ డీఈని కలిసి,రైతుల సమస్యను వివరించి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ ఏటీ.కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటకు కీలక దశ సమయానికి సాగునీరు అందకపోతే వేలాది ఎకరాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.కేఎల్ఐ ద్వారా డిండి ప్రాజెక్టులోకి నీటిని తరలించేందుకు అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టి, ఆయకట్టు రైతులకు సాగునీరు అందేలా చూడాలని నాయకులు కోరారు.రైతులు ఎంతో పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటను కాపాడేందుకు ప్రభుత్వం మరియు నీటిపారుదల శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

12 వేల ఎకరాల రైతుల పంటలకు నీరు అందించడం కేవలం ఒక ప్రాంత సమస్యగా కాకుండా వేలాది రైతు కుటుంబాల జీవనోపాధికి సంబంధించిన అంశమని, అందువల్ల అధికారులు సమస్యను అత్యవసరంగా పరిగణించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారం చూపాలని కోరారు.

రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేఎల్ఐ ద్వారా నీటిని తరలించే ప్రక్రియను వేగవంతం చేసి,పంటలు ఎండిపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కందుకూరు సర్పంచ్ బరపటి కొండల్, మాధమోని అమృత్,భాస్కర్, గణేష్,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో లాభాల శిఖరానికి ఏపీఎచ్ఎంఈఎల్

మొదటిపేజీ తరువాయి

దాదాపు మూడు దశాబ్దాల క్రితం రూ.21 కోట్ల పేరుకుపోయిన నష్టాలు.. మూతపడే పరిస్థితి.. కానీ, సింగరేణి ఆధీనంలోకి వచ్చిన తర్వాత నుంచి ఇప్పటి వరకు రూ.60.85 కోట్ల లాభాలు (సంచిత లాభాలు). అందులోనూ గత మూడేళ్లలోనే రూ.34.20 కోట్ల నికర లాభాలు ఆర్జించడం విశేషం. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ రంగ సంస్థగా మనుగడే ప్రశ్నార్థకంగా మారిన ఆంధ్రప్రదేశ్ హెవీ మెషినరీ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్ (ఏపీఎచ్ఎంఈఎల్) ఇప్పుడు సింగరేణి అనుబంధ సంస్థగా ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత లాభాల బాటలో దూసుకుపోతోంది.

ముఖ్యంగా గత మూడేళ్లుగా సంస్థ ఆర్థిక పనితీరు గణనీయంగా మెరుగుపడింది. 2023 డిసెంబరులో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి విస్తరణతోపాటు దాని అనుబంధ సంస్థ ఏపీఎచ్ఎంఈఎల్‌ను జాతీయస్థాయి సంస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో చేపట్టిన చర్యలు సంస్థకు నూతన జవసత్వాలను అందించాయి.

సింగరేణితోపాటు ఇతర భారీ పరిశ్రమలకు యంత్రాలు, వాటి విడిభాగాలను తయారు చేసి సరఫరా చేస్తున్న ఏపీఎచ్ఎంఈఎల్ తన 50 ఏళ్ల చరిత్రలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో రూ.23.33 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది.

**మూడేళ్లుగా వరుస లాభాలు**

ఒకప్పుడు తీవ్ర నష్టాలతో మూసివేత అంచులకు చేరిన ఏపీఎచ్ఎంఈఎల్ ఇప్పుడు వరుసగా లాభాలను నమోదు చేస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1.05 కోట్లు, 2024-25లో రూ.9.87 కోట్లు, 2025-26లో రూ.23.33 కోట్ల నికర లాభాలను సాధించడం విశేషం. దీంతో 1998-99 లో సింగరేణి ఆధీనంలోకి వచ్చిన తర్వాత నుంచి ఇప్పటి వరకు(2025-26 ) సంస్థ ఆర్జించిన మొత్తం లాభాలు రూ.60.85 కోట్లకు చేరాయి.

**జాతీయ స్థాయికి ఏపీఎచ్ఎంఈఎల్**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ, దిశానిర్దేశంతో సింగరేణి నాయకత్వంలో ఏపీఎచ్ఎంఈఎల్‌ను జాతీయ స్థాయిలో పోటీపడే సంస్థగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు. గత ఏడాది ఆగస్టులో ఉప ముఖ్యమంత్రి స్వయంగా ఏపీఎచ్ఎంఈఎల్ ప్లాంటును సందర్శించి సంస్థ పనితీరు, అభివృద్ధి ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. సంస్థ కేవలం తెలుగు రాష్ట్రాల్లోని పరిశ్రమలకు మాత్రమే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కొత్త తరహా యంత్రాలు, యంత్ర విడిభాగాలను తయారు చేయడంతోపాటు ఉత్పత్తులను విస్తరించి కొత్త మార్కెట్లను సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్లాంటులో పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించి కార్మికులతో మాట్లాడి వారిని ప్రోత్సహించారు.

**సింగరేణి నుంచి.. దేశంలోని దిగ్గజ సంస్థల వరకు**

గతంలో ప్రధానంగా సింగరేణి వంటి సంస్థలకు యంత్రాలు, విడిభాగాలను సరఫరా చేసిన ఏపీఎచ్ఎంఈఎల్ ఇప్పుడు తన మార్కెట్‌ను దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. బీహెచ్ఈఎల్, జెన్‌కో, ఎన్ఎండీసీ, ఆర్ఐఎన్ఎల్ వంటి ప్రముఖ సంస్థలకు కూడా యంత్రాలు, విడిభాగాలను సరఫరా చేస్తూ జాతీయస్థాయిలో తన వ్యాపారాన్ని విస్తరిస్తోంది.

# బీఆర్ఎస్ శ్రేణుల అణచివేతకు రేవంత్ సర్కార్ కుట్ర: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: జూరాల ఆయకట్టుకు సాగునీరిచ్చి పంటను కాపాడాలని డిమాండ్ చేసిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.

"కళ్లముందే పంటలు ఎండిపోయి అల్లాడుతున్న అన్నదాతల గోసను ప్రభుత్వం తీర్చాల్సిందిపోయి, న్యాయమైన డిమాండ్‌తో నిరసనకు సిద్ధమైన రైతులను, బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రేవంత్ సర్కార్ కుట్ర చేస్తోంది. మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, సి.లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నేతలను అక్రమంగా నిర్బంధించడం రేవంత్ రాక్షస మనస్తత్వానికి నిదర్శనం. వందలాది రైతులను కూడా పోలీసులు అడ్డుకుని నిర్బంధించడం రాష్ట్రంలో సాగుతున్న అణచివేతకు ఉదాహరణ. సీఎంగా విఫలమైన రేవంత్ తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికే జిల్లాలోని అనేక మండలాల్లో బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధాలకు చీకటి ఆదేశాలిచ్చారు.

జూరాల ప్రాజెక్టులో 9 టీఎంసీల నీటి లభ్యత ఉన్నా కూడా విడుదల చేయకుండా కుంటిసాకులతో ప్రభుత్వం పచ్చని పంటల ఉసురు తీస్తోంది. తమ పంటలను కాపాడుకునే ఏకైక తపనతో రైతులు జూరాల గేట్లు ఎత్తే ప్రయత్నం చేస్తే వారిపై అక్రమ కేసులు బనాయించింది. తెలంగాణ గడ్డపై ఉన్న జూరాల ప్రాజెక్టు పరిసరాల్లోకి రైతులు రాకుండా ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటుచేసి వందలాది పోలీసులను చుట్టుపక్కల మోహరించడం.. వస్తున్న రైతులను అడ్డగించి అరెస్టులు చేయడం ముమ్మాటికీ సిగ్గుమాలిన చర్య. అక్రమంగా అరెస్టు చేసిన రైతులు, బీఆర్ఎస్ నేతలను ప్రభుత్వం విడుదల చేయడంతోపాటు జూరాల ఆయకట్టు రైతులకు వెంటనే సాగునీరు విడుదల చేయాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# సింగరేణి స్థలాల్లో స్థిర నివాసం ఉన్నవారికి పట్టాలు: శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి

గోదావరిఖని, మంచిర్యాల, మందమర్రి, ఖమ్మం జిల్లా కొత్తగూడెం, ఇల్లెందు ప్రాంతాలకు సంబంధించి సింగరేణి స్థలాల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఆదివారం మంథని పట్టణంలోని రావుల చెరువు కట్ట హనుమాన్ ఆలయంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో భట్టి విక్రమార్క సింగరేణి ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకున్న వారి పట్టాలను క్రమబద్ధీకరించారని గుర్తుచేశారు. ఇంకా మిగిలిన వారి స్థలాలకు సంబంధించి కమిటీ ఏర్పాటు చేసుకొని పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# జూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణం:

మొదటిపేజీ తరువాయి

జూరాల: జూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జూరాల దగ్గర అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాలలో ఆయన ఈమేరకు మాట్లాడారు. వరద లేని పరిస్థితుల్లో గేట్లు ఎత్తితే తాగునీటికి ఇబ్బంది కాదా? అని ప్రశ్నించారు.

"కేసీఆర్ గతంలో 20 టీఎంసీల గట్టు రిజర్వాయర్‌ను తీసుకొస్తామని చెప్పారు. జూరాల, భీమా ఆయకట్టుకు సింగోటం నుంచి నీళ్లు తెస్తామన్నారు. పాలమూరుపై అంత ప్రేమ ఉంటే రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదు? కేసీఆర్ రిజర్వాయర్లు కట్టకపోవడం వల్లే నీళ్లను నిల్వ చేసుకోలేకపోతున్నాం. పాలమూరు జిల్లాను ఎండబెట్టే ప్రయత్నం చేశారు. కేసీఆర్ హయాంలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 30 శాతానికి మించలేదు. మా ప్రభుత్వంలో ఈ వాటా 43 శాతం వరకు ఉంది. నీటి కేటాయింపుల విషయంలో కాంగ్రెస్ సర్కారు రాజీపడదు. 15 టీఎంసీలతో గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు ఇచ్చాం. ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి ఇంకా నీళ్లు వస్తాయని భావిస్తున్నాం. ప్రాజెక్టుల్లో ఉన్న నీళ్లను సరైన పద్ధతిలో ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నాం. వచ్చే సీజన్‌కు నీటి ఎద్దడి లేకుండా చేస్తాం" అని అన్నారు.

# ద్వారకాతిరుమల ఆలయంలో మూడు నెలల బదిలీ నిబంధన గాలికి

మొదటిపేజీ తరువాయి

**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా టి రమేష్ /ద్వారకాతిరుమల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉద్యోగుల లోకల్ బదిలీల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఉద్యోగులు ఒకే స్థానంలో ఎక్కువ కాలం కొనసాగకుండా, పరిపాలనా పారదర్శకతను కాపాడేందుకు అమలులో ఉన్నట్లు పేర్కొంటున్న మూడు నెలల స్థానిక బదిలీల విధానం ప్రస్తుతం ఎందుకు సక్రమంగా అమలు కావడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ప్రతి మూడు నెలలకు స్థానిక బదిలీలు జరగాల్సి ఉంటే.. ఆ ప్రక్రియ ఎందుకు నిలిచిపోయింది.అనే ప్రశ్నకు ఆలయ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. కొన్ని నెలలుగా బదిలీల ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో ఉద్యోగుల్లోనూ, భక్తుల్లోనూ అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.కొత్త ఈవో బాధ్యతలు చేపట్టి సుమారు ఐదు నెలలు గడుస్తున్నప్పటికీ పరిస్థితిలో ఆశించిన మార్పు కనిపించలేదని కొందరు ఉద్యోగులు, స్థానికులు పేర్కొంటున్నారు. కొంతమంది ఉద్యోగులు ఏళ్ల తరబడి ఒకే విభాగం లేదా ఒకే స్థానంలో కొనసాగుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ఒకవైపు బదిలీలకు నిబంధనలు ఉన్నాయని చెబుతుంటే.. మరోవైపు దీర్ఘకాలంగా ఒకే స్థానంలో విధులు నిర్వహిస్తున్న వారికి ఆ నిబంధనలు ఎలా వర్తిస్తున్నాయన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.మూడు నెలల బదిలీ నిబంధన అమల్లో ఉందా? ఉంటే ఇప్పటివరకు ఎన్ని స్థానిక బదిలీలు జరిగాయి?ఏళ్ల తరబడి ఒకే స్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎంతమంది?బదిలీలు నిలిచిపోవడానికి కారణం ఏమిటి? ఇకపై బదిలీలను ఎప్పుడు చేపడతారు? అనే అంశాలపై ఆలయ అధికారులు పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.ఆలయ పరిపాలనలో పారదర్శకత, సమానత్వం, జవాబుదారీతనం ఉండాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. నిబంధనలు ఉంటే అవి అందరికీ సమానంగా వర్తించేలా చర్యలు తీసుకోవాలని, బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరుతున్నారు.ఈ ఆరోపణలపై ఆలయ అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితిని స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

# ఓటరు జాబితాలో పేరు అంశం..

మొదటిపేజీ తరువాయి

ఓటరు జాబితాలో పేరు అంశంలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ కి మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ.. గతేడాది కోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఈ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. ఆ పిటిషన్‌ను మేజిస్ట్రియల్ కోర్టు తిరస్కరించింది. ఆ ఉత్తర్వును సవాల్ చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌పై తాజాగా దర్యాప్తు చేపట్టిన దిల్లీ న్యాయస్థానం.. ఆ తీర్పును పక్కనబెట్టింది. దీంతో సోనియా పౌరసత్వ అంశంపై దర్యాప్తునకు మార్గం సుగమం అయ్యింది.

మేజిస్ట్రేట్ కోర్టు ఉత్తర్వులు సరైన వివరణ లేనివని పేర్కొంటూ ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే వాటిని కొట్టివేశారు. చట్టపరమైన నియమాలు పాటించకపోవడం, సంబంధిత అధికారి వాదనలను వినకపోవడం వంటి అనేక లోపాలు ఈ ఉత్తర్వులో ఉన్నట్లు గుర్తించామన్నారు.తదుపరి విచారణను సెప్టెంబర్ 29కి వాయిదా వేశారు.

**ఏమిటీ కేసు..?**

1983లో సోనియాగాంధీకి భారత పౌరసత్వం వచ్చింది. అయితే 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గతేడాది ఆగస్టులో భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. అందులో గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు సోనియా పేరును చేర్చారని పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని రాసుకొచ్చారు. పౌరసత్వం లేని సోనియా పేరును ఓటరు జాబితాలో చేర్చి అప్పటి కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిందని ఆరోపించారు.

# సచివాలయం పనిచేయడానికే..

మొదటిపేజీ తరువాయి

చెన్నై పట్టినపాక్కంలోని శీనివాసపురం వద్ద నూతన సచివాలయం (ాావఏతీమ్ఖతీఱఖ్) నిర్మించడానికి విజయ్ సర్కార్ చర్యలు చేపడుతోంది. ఈ ప్రతిపాదనపై డీఎంకే అధినేత, మాజీ సీఎం ఎంకే స్టాలిన్ (వీఖ శ్ఖుశ్రీఱఅ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే స్థానిక మత్స్యకార సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా భారీ నిరసన చేపడతామని హెచ్చరించారు. మెరీనా బీచ్ సమీపంలో సెక్రటేరియట్ నిర్మాణాన్ని ప్రజలు, మత్సకారులు వ్యతిరేకిస్తున్నా విజయ్ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. సెక్రటేరియట్ ఉండేది పని చేయడానికే తప్ప.. సీఎం సముద్రాన్ని చూస్తూ కూర్చోవడానికి కాదని ఎద్దేవా చేశారు.

మత్స్యకారుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని.. పట్టినపాక్కంలో కొత్త సచివాలయం నిర్మాణ ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని స్టాలిన్ డిమాండ్ చేశారు. వారి జీవనోపాధి, పరిసరాలను నాశనం చేసి మరీ నూతన సచివాలయం నిర్మించాల్సిన అవసరం లేదన్నారు. ఆ ప్రాంతంలో స్థానిక జాలర్లకు ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**సచివాలయాన్ని మా సమాధులపైనే కట్టాలి**

మరోవైపు, కొత్త సచివాలయం నిర్మించనున్నట్లు ప్రభుత్వ జీవో విడుదల కావడంతో ముల్లికుప్పం శీనివాసపురం, ముల్లిమానగర్, రాజీవ్‌గాంధీ నగర్, నంబిక్కై నగర్, భవాని కుప్పం, డుమ్మింగ్ కుప్పం, ఇరుదయరాజపురం, సెల్వరాజ్‌పురం, నొచ్చినగర్, నొచ్చికుప్పం తదితర మత్స్యకార గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు (ఖీఅంప్ర్రవతీఎవఅం ాతీశేవర్) చేపట్టారు. కొత్త సచివాలయాన్ని నిర్మిస్తే తమ జీవనాధారం దెబ్బతింటుందని, తమ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తం..

మొదటిపేజీ తరువాయి

పశ్చిమాసియాలో ఘర్షణలు ఎప్పుడు ఏ రూపం దాల్చుతాయో తెలియని ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరాన్ తన సాయుధ దళాలకు "కోడ్ 100" (జశీంవ 100) అలర్ట్‌ను జారీ చేసినట్లు సమాచారం. ఈ అలర్ట్‌ను ఆ దేశ అత్యున్నత స్థాయి సైనిక సన్నద్ధతగా రక్షణరంగ నిపుణులు అభివర్ణిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్యాంప్ డేవిడ్ (వారాంతంలో విశ్రాంతి తీసుకునే ప్రదేశం) నుంచి షెడ్యూల్ సమయం కంటే ముందుగానే వైట్‌హౌస్‌కు తిరిగిరావడం, ఈ అలర్ట్ జారీ కావడం దాదాపు ఒకేసారి జరిగాయి. దాంతో పశ్చిమాసియాలో భీకరదాడులు జరుగుతాయా..? అనే సిగ్నల్ ప్రపంచానికి వెళ్లింది.

**ఏంటీ కోడ్ 100 అలర్ట్..?**

ఈ కోడ్ 100 అలర్ట్ (జశీంవ 100)ను ఇరాన్ సాయుధ దళాలకు అత్యున్నత స్థాయి సంసిద్ధతగా చెబుతుంటారు. ఇది అమలు చేయడమంటే.. తమ దేశంపై జరగబోయే దాడికి దీటుగా స్పందించడానికి సైనిక, భద్రతా దళాలను సంసిద్ధంగా ఉంచడమే. దళాలను అవసరమైన చోట వేగంగా మోహరించేలా, యుద్ధప్రాతిపదికన సైనిక సమాచార మార్పిడి తగ్గట్టుగా చర్యలు ఉంటాయి. దీంతో అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి భీకరదాడులు జరుగుతాయా..? అనే ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే, ఈ కోడ్ 100 అలర్ట్‌పై ఇరాన్ నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు.

ప్రస్తుతం పశ్చిమాసియాలో అమెరికా మిత్ర దేశం సౌదీ అరేబియా, ఇరాన్ మద్దతున్న హూతీ తిరుగుబాటుదారుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. సౌదీ చమురు ఎగుమతులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. కీలకమైన ఈస్ట్-వెస్ట్ ఆయిల్ పైప్‌లైన్ (పెట్రో లైన్) మూసివేయాల్సి వచ్చింది. సౌదీ రాజధాని రియాద్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. రియాద్ సహా పరిసర ప్రాంతాలపై తాము క్షిపణి, డ్రోన్ దాడులు చేసినట్లు హూతీలు ప్రకటించగా.. వాటిని తాము అడ్డుకున్నామని సౌదీ ప్రకటించింది. హూతీలపై దాడులకు దిగే అవకాశాలను అమెరికా పరిశీలిస్తోందంటూ ఒక దశలో వార్తలు వచ్చాయి.

వాటి కోసమే ట్రంప్ క్యాంప్ డేవిడ్‌లో తన పర్యటనను కుదించుకుని షెడ్యూల్ కంటే ఒక రోజు ముందుగానే శ్వేతసౌధానికి చేరుకున్నారని పలు కథనాలు పేర్కొన్నాయి. పశ్చిమాసియాలో దాడులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉండడంతో ఆయా దేశాల్లో ఉన్న తమ పౌరులు అప్రమత్తంగా ఉండాలని అగ్రరాజ్యం సూచించింది. ఆ సమయంలో ఇరాన్ కోడ్ 100 (జశీంవ 100)ను యాక్టివేట్ చేసిందన్న మీడియా కథనాలు వెలువడ్డాయి.

## ఎన్నికలు జరగని 58 గ్రామపంచాయతీలకు

# గుడ్‌న్యూస్..

మొదటిపేజీ తరువాయి

ఎన్నికలు జరగని 58 గ్రామపంచాయతీలకు గుడ్‌న్యూస్.. మంత్రి సీతక్క చొరవతో రూ.33 కోట్లు నిధులు విడుదల...

తెలంగాణలో ఎన్నికలు జరగని 58 గ్రామ పంచాయితీలకు గుడ్ న్యూస్ చెప్పింది ప్రభుత్వం. కోర్టు కేసులు, ఇతర కారణాలతో ఎన్నికలు జరగని గ్రామ పంచాయితీలకు అండగా నిలిచింది రాష్ట్ర ప్రభుత్వం. ఎన్నికలు జరగలేదన్న కారణంతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయిన క్రమంలో కీలక నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఎన్నికలు జరగని 58 గ్రామ పంచాయితీలకు రాష్ట్ర నిధులు విడుదల చేశారు. ప్రపంచపటాలు పరిశీలించండి

గ్రామ పంచాయితీలు నష్టపోకూడదన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. 58 గ్రామపంచాయతీలకు రూ.33.62 కోట్ల నిధులు విడుదల చేసింది ప్రభుత్వం.ఈమేరకు ఆయా గ్రామపంచాయతీల ఖాతాల్లో నిధులు జమ చేసింది ప్రభుత్వం.

ఎన్నికలు జరగలేదని గ్రామాల అభివృద్ధి ఆగకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు మంత్రి సీతక్క. కేంద్ర నిధులు రాకపోయినా.. గ్రామాల అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ నిధులను ఆయా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, మరియు ఇతర అత్యవసర సమగ్ర అభివృద్ధి పనుల కోసం వినియోగించనున్నారు.ఎన్నికలు జరగకపోయినా గ్రామాల ప్రగతి కుంటుపడకూడదనే ఉద్దేశంతో మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ నిధులు విడుదల చేయించడంపై ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వేయి స్తంభాల దేవాలయంలోగణపతి సూక్తం,అధర్వణ వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు



● వైభవంగా ఉత్తిష్ఠ సింహ గణపతి అలంకరణ

**హనుమకొండ, సెప్టెంబర్ 21 (జనసముద్రం)**

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం 8వ రోజు కార్యక్రమాలను శివప్రీతికరమైన సోమవారం సందర్భంగా వైభవంగా నిర్వహించారు. సోమవారంఉదయం ఉత్తిష్ఠ గణపతి స్వామివారికి కాకతీయుల కాలం నాటి ప్రాచీన కోనేరు తీర్థ బిందాభిషేకం, సువర్ణ కుంకుమ, హరిద్ర, పుష్ప, సింధూర రసాభిషేకాలు నిర్వహించారు. అనంతరం మారేడు దళాలతో గణపతి సూక్తం, అధర్వణ వేద మంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సింహ గణపతిగా అలంకరించారు. క్షీరాన్న నైవేద్యం సమర్పించి నీరాజన, మంత్రపుష్ప కార్యక్రమాలను నిర్వహించారు. మృణ్మయ మూర్తికి షోడశోపచార పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్తిష్ఠ గణపతి స్వామివారిని మయూరి వాహనంపై అధిష్ఠింపజేసి వేయి స్తంభాల దేవాలయం నుంచి అలంకార్ టాకీస్ వరకు మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా గణపతి హోమం యాగశాలలో సమస్త పశుపక్షాదులు, జీవరాశులు అనావృష్టి నుంచి రక్షింపబడాలని, సకాలంలో వర్షాలు కురిసి లోకకల్యాణం జరగాలని సంకల్పిస్తూ గణపతి, నవగ్రహ, అష్టదిక్పాలక, పంచసూక్త మంత్రాలతో మహా గణపతి హోమాన్ని నిర్వహించారు. అటుకులు, బెల్లం, మోదకాలు, గోధుమపిండి, చక్కెర తదితర హోమ ద్రవ్యాలతో మూలమంత్రయుక్తంగా హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి తత్వాన్ని వివరిస్తూ వేదాలు, ఉపనిషత్తుల్లో గణపతికి ఉన్న విశిష్టతను పండితులు వివరించారు. గణపతి ఉపనిషత్తులో స్వామివారిని జ్ఞాన, విజ్ఞాన, బ్రహ్మమయ స్వరూపంగా వర్ణించారని తెలిపారు. ఏకదంతుడు, లంబోదరుడు, పాశాంకుశాలను ధరించిన మహాగణపతిని ధ్యానించడం ద్వారా శుభఫలితాలు కలుగుతాయని పేర్కొన్నారు. గజముఖాన్ని ఓంకార స్వరూపానికి సంకేతంగా గణేశ తాపన్య ఉపనిషత్తు పేర్కొన్న విషయాలను వివరించారు. అన్నప్రసాద వితరణ ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొన్నం శ్యామ్, ఆడెపు అజయ్ కుమార్, వేల్పుల మురళీకృష్ణ, రామగిరి కార్తీక్, కృష్ణవేణి తదితరులు పాల్గొని భక్తులకు సేవలందించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళలు, భక్తులు దేవాలయాన్ని సందర్శించి ఉత్తిష్ఠ గణపతి స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం వైదిక కార్యక్రమాలను గంగు మణికంఠ అవధాని ఆధ్వర్యంలో మఠం ప్రణవ్, కాశీలింగాచారి, గంగు ఉపేంద్ర శర్మ నిర్వహించారు. ఆలయ ఈవో అనిల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది.

# వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీసిన డ్రాయింగ్ పోటీలు

**హనుమకొండ, సెప్టెంబర్ 21 (జనసముద్రం):**

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హనుమకొండ న్యూ రాయపుర కాలనీలోని శ్రీ శివపుత్ర యూత్ అసోసియేషన్ గజానన మండలి ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థిని, విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. చాగంటి ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ డాక్టర్ మంజుల సమక్షంలో జరిగిన ఈ పోటీల్లో సుమారు 25 మంది చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారి ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులకు చాగంటి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలను కాలనీ పెద్దల చేతుల మీదుగా అందజేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను డాక్టర్ మంజుల అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మంజుల మాట్లాడుతూ చిన్నారుల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని



అన్నారు. డ్రాయింగ్ వంటి కళా కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను పెంచుతాయని తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన కాలనీవాసులు, శ్రీ శివపుత్ర యూత్



అసోసియేషన్ కమిటీ సభ్యులకు, ముఖ్యంగా కోకిలవాయి మఠం సురేష్ బాబు, ఉమాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కోకిలవాయి మఠం సురేష్ బాబు మాట్లాడుతూ చాగంటి ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ డాక్టర్ మంజుల, శ్రీ శివపుత్ర యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కోకిలవాయి మఠం ఉమా డ్రాయింగ్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యూత్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సహచర విద్యార్థినికి అండగా పూర్వ విద్యార్థులు

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 21 (జనసముద్రం)**

నాలుగు దశాబ్దాలు గడిచినా పాఠశాల నాటి స్నేహబంధం చెదరలేదు. కష్ట సమయంలో తమ సహచర విద్యార్థినికి తోడుగా నిలవాలన్న ఆత్మీయతతో 1987–88 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న స్వర్ణలతను పరామర్శించేందుకు వరంగల్ జిల్లా చంద్రకొండకు వెళ్లారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్ గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 1987–88 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన సుమారు 86 మంది విద్యార్థులు ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో స్థిరపడి తమ కుటుంబాలతో జీవిస్తున్నారు. కాలం గడిచినా చిన్ననాటి స్నేహాన్ని మాత్రం మరచిపోలేదు. ఎవరికైనా కష్టం వచ్చిందంటే తామంతా ఒక్కటై అండగా నిలవడం వారి స్నేహానికి



నిదర్శనంగా నిలుస్తోంది. సహచర విద్యార్థిని స్వర్ణలత అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆమెను చూడకుండా ఉండలేక చంద్రకొండకు వెళ్లారు. ఆమెను ఆప్యాయంగా పలకరించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల రోజుల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ స్వర్ణలతతో తమకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. విద్యార్థి దశలో స్వర్ణలత పాటలు పాడుతూ, యాంకర్‌గా వ్యవహరిస్తూ పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేదని వారు గుర్తు చేసుకున్నారు. నాటి జ్ఞాపకాలను తలచుకుంటూ ఆమె త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. "స్నేహానికి వయసు, కాలంతో సంబంధం లేదు.. కష్ట సమయంలో పక్కన నిలవడమే నిజమైన స్నేహం" అనే భావనను పూర్వ విద్యార్థులు తమ చర్య ద్వారా చాటిచెప్పారు. స్వర్ణలత త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని, ఇకపై ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని వారు ఆకాంక్షించారు. 39 సంవత్సరాల తర్వాత కూడా తమ మధ్య కొనసాగుతున్న ఈ ఆత్మీయత, అనుబంధం భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగాలని, తమలో ఎవరికైనా ఆపద ఎదురైనప్పుడు కుటుంబ సభ్యుల్లా ఒకరికొకరు అండగా నిలవాలని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.

# తెలంగాణ అంబేద్కర్ సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షుడిగా బొంకూరి రాజు

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 21 (జనసముద్రం)**

తెలంగాణ అంబేద్కర్ సంఘం ఎల్కతుర్తి మండల నూతన అధ్యక్షుడిగా ఇందిరానగర్ గ్రామానికి చెందిన బొంకూరి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు వెల్మకంటి దయాకర్ ఆదేశాల మేరకు ఆదివారం ఎల్కతుర్తిలోని కాకతీయ వనవిహార్ పార్కులో జిల్లా అధ్యక్షుడు గొర్రె థామస్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలో ఉపాధ్యక్షులుగా గొర్రె తిరుపతి (దామెర), అంబాల కిరణ్ (ఎల్కతుర్తి), ప్రధాన కార్యదర్శిగా బొల్లారపు శ్రీనివాస్ (పెంచికలపేట్), సహాయ కార్యదర్శులుగా చిలుముల ప్రమోద్, గొర్రె అజయ్, ఆరేపల్లి కిరణ్ ఎన్నికయ్యారు. సలహాదారుగా ఎల్తూరి సురేష్, గౌరవ అధ్యక్షుడిగా ఆరేపల్లి రాజయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గొర్రె థామస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నూతన కమిటీకి



సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సామాజిక చైతన్యం కల్పించాలని, సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. నూతన మండల అధ్యక్షుడు బొంకూరి రాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకులు, సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల ఆర్యరాజ్, చిలుముల ప్రమోద్, శనిగరపు వంశీ, మండల కమిటీ సభ్యులు, అంబేద్కర్‌వాదులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి

## నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి । సెప్టెంబర్ 21**



నాంపల్లి: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాంపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తులు చిన్నారులు మహిళలు యువత పెద్దలు భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజిస్తూ ఉత్సవాలను ఆనందోత్సాహాలతో నిర్వహించడం సంతోషకరంగా ఉందని నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్న నేపథ్యంలో నిమజ్జన కార్యక్రమాలను కూడా ప్రశాంతంగా సురక్షితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలో భక్తులు నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా శోభాయాత్ర మార్గంలో ఉన్న విద్యుత్ తీగల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ప్రమాదాలకు అవకాశం లేకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చెరువులు వాగులు ఇతర నీటి వనరుల్లో విగ్రహాల నిమజ్జనం చేసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చిన్నారులు ఈత రాని వారు నీటి వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు పెద్దలు అప్రమత్తంగా చూడాలని కోరారు.

నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనే యువత నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలని కత్తి రవీందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు శాంతియుత వాతావరణంలో నిమజ్జన వేడుకలను నిర్వహిస్తూ అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా సురక్షితంగా జరిగేలా ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. నిమజ్జన మార్గాల్లో భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు చెరువులు వాగుల వద్ద తగిన రక్షణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పరస్పరం సహకరించుకుంటూ యువత సంయమనం పాటిస్తూ శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని వినాయక నిమజ్జన వేడుకలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కత్తి రవీందర్ రెడ్డి అన్నారు

# చెరువుల ఆక్రమణలపై అధికారుల హెచ్చరిక:అక్రమంగా దున్నితే కఠిన చర్యలు

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 21 (జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోపాల్‌పూర్ గ్రామంలో కాలువలు, చెరువులను సోమవారం పరిశీలించారు. గత

చెరువులను అక్రమంగా దున్నడం, చెరువు పరిధిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు. నిజాం కాలంలో చెరువుల నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం పట్టా భూములను సైతం చెరువులుగా మార్చిన సందర్భాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ప్రజలకు అసౌకర్యం కలిగించేలా చెరువులు, కాలువల పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈతో పాటు సిబ్బంది చెరువులు, కాలువలను పరిశీలించారు. కాలువల పరిస్థితి, నీటి ప్రవాహానికి ఉన్న ఆటంకాలు, ఆక్రమణలు తదితర అంశాలను పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ సమంత్, మైనర్ ఇరిగేషన్ సిబ్బంది, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, ఉపసర్పంచ్ మరుపాక సందీప్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బడా గణేష్ సన్నిధిలో బీసీ మహాసభ సభ్యులు





**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 21**

తోటల సురేందర్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజలు.. ఐక్యతకు ప్రతీకగా బీసీ మహాసభ ప్రతినిధుల సందర్శనహైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు తోటల సురేందర్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు జాతీయ బీసీ మహాసభ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా సభ్యులు సోమవారం ఖైరతాబాద్ బడా గణేష్‌ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. జాతీయ బీసీ మహాసభ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ మల్కాజిగిరి నియోజకవర్గ అధ్యక్షులు ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తోటల సురేందర్ ముదిరాజ్ అందించిన ఆహ్వానం, సహకారానికి జాతీయ బీసీ మహాసభ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా సభ్యుల తరపున ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉదయ్ కుమార్ గౌడ్, అఖిల గౌడ్, భాగ్యలక్ష్మి ముదిరాజ్, సాయి గంగపుత్ర, రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొని బడా గణేష్‌ను దర్శించుకున్నారు.

ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్
జాతీయ బీసీ మహాసభ
మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్
తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ
మల్కాజిగిరి నియోజకవర్గ అధ్యక్షులు
శ్రీ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

# డిండి ముస్లిం నూతన కమిటీకి సన్మానం

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 21: డిండి:-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో ఇటీవల ఎన్నికైన పట్టణ ముస్లిం మైనార్టీ నూతన కమిటీకి ఘన సన్మాన కార్యక్రమం షాదిఖానాలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో గౌరవాధ్యక్షులు ఎస్కే ఉమర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు నూతన కమిటీ సభ్యులను పూలమాలలు వేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు. కమిటీ అధ్యక్షులు ఎంఎ ఖలీమ్,కార్యదర్శి ఎండి షబ్బీర్,ఉపాధ్యక్షులు ఎండి రషీద్,చాంద్ పాషా,సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్, కోశాధికారి ఎండి సోహెల్ యూత్ కమిటీ అధ్యక్షులు ఎండి నసీర్,ఉపాధ్యక్షులు ఎండి అవేస్,ఎండి ఆఫ్నాన్,కోశాధికారి ఎండి మహరాజ్,కార్యదర్శి ఎం డి సిరాజ్,సహాయ కార్యదర్శి ఎండి సమీర్ లను ఘనంగా సన్మానించారు.

# గణేష్ మండపాలను సందర్శించిన ఎంపీ ఈటల రాజేందర్, రాజేశ్వరరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 22**

కూకట్పల్లి పలు వీధుల్లో గణేష్ నవరాత్రుల సందర్భంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు తో కలిసి కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని అస్మత్‌పేట్, బోయిన్‌పల్లి, బాలానగర్, ఫతేనగర్, మూసాపేట్, ఖైతలాపూర్ డివిజన్లలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను సందర్శించారు. మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయా గణేష్ మండపాలను సందర్శించిన ఈటల రాజేందర్ వద్దేపల్లి రాజేశ్వరరావు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు, భక్తులు వారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం మండప నిర్వాహకులకు, భక్తులకు వినాయక చవితి మరియు గణేష్ నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ గారు మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా భక్తిశ్రద్ధలతో ఆనందంగా నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ముఖ్యంగా నిమజ్జనం సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, చెరువులు, నీటి వనరుల్లోకి ఎవరూ దిగకుండా చూసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ విషయంలో కూడా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం, ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ప్రాంతాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గణేష్ మండప నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టను చదును చేసి స్కూల్ నిర్మించాలనే నిర్ణయాన్ని పునర: పరిశీలించాలి

**●జగిత్యాల కలెక్టర్ కు మోరపల్లి గ్రామ ప్రజలు ప్రజావాణిలో పిర్యాదు**

**(జన సముద్రం న్యూస్)జగిత్యాల జిల్లా**

జగిత్యాల రూరల్ మండల్ మోరపల్లి గ్రామ శివారులోని మోరపల్లి గుట్ట సర్వే నంబర్ 154 లో 8 ఎకరాలు గుట్టను స్కూల్ నిర్మాణం కోసం చదును చేసే ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు గ్రామీణులు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ స్కూల్ నిర్మాణాన్ని తాము పూర్తిగా స్వాగతిస్తున్నామని కానీ స్థల ఎంపిక విషయంలోనే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని వారు తెలిపారు. సుమారు 50 అడుగుల ఎత్తు ఉన్న ఈ గుట్టను ప్రోక్లెయిన్‌లతో చదును చేయడానికి బ్లాస్టింగ్ మిషన్లతో రాళ్లను పగలగొట్టి పిల్లర్ల పుటింగ్స్ వేయడానికి దాదాపు 25 కోట్ల అదనపు ఖర్చు అవుతుందని ఇది స్పష్టంగా ప్రజాధనం దుర్వినియోగం చేయడమేనని గ్రామస్తులు





ఆరోపించారు. ఇదే మొత్తంతో రోడ్డు ఫేసింగ్‌లోనే 25 ఎకరాల సమతల భూమి అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. అంతే కాకుండ ఈ గుట్టను తొలగించే క్రమంలో దాదాపు లక్ష చెట్లను నరకాల్సి వస్తుందని దీనివల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలగడమే కాకుండ భూగర్భ జలాలు మరింత అడుగంటిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మోరపల్లి గ్రామానికి మిగిలి ఉన్న ఏకైక గ్రామ ఆస్తి ఈ గుట్ట ప్రాంతమేనని తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న తమ గ్రామ ఆస్తిని స్కూల్ పేరుతో నాశనం చేయడం తగదని వాపోయారు. ఈ ప్రాంతంలో ఎలాంటి అదనపు ఖర్చు లేని అనువైన ప్రభుత్వ సమతల భూములు



ఖాళీగా ఉన్నాయని భావి తరాల భవిష్యత్తును ప్రకృతిని ప్రభుత్వ దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి స్కూల్‌ను వేరే సమతల ప్రదేశానికి మార్చాలని మోరపల్లి గ్రామ ప్రజలు కోరారు. ఈ పిర్యాదులో జగిత్యాల ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి ఉప సర్పంచ్ ఆగునూరి గంగరాజాం మాజీ ఉప సర్పంచ్ ప్రకాష్ దమ్మ లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి దొంగ మోహన్ రెడ్డి నాయకులు దుమల దేవయ్య, అబ్దుల్లా బేతి రాంమోహన్ రెడ్డి, కన్నవేణి అమరేందర్ రెడ్డి ఎడమల నారాయణ రెడ్డి దీకొండ రమేష్ తురగ జైపాల్ కాలగిరి తిరుపతి రెడ్డి ఎడమల రాజిరెడ్డి ఎడమల మల్లారెడ్డి బోల్లె వంశి తదితరులు ఉన్నారు.

# మద్యపాన నిషేధం కోసం ఉద్యమం ఉధృతం

**●అక్టోబర్ 2న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి**

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 21 (జనసముద్రం)**

మద్యపాన నిషేధాన్ని కోరుతూ అక్టోబర్ 2న నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అడ్డూరి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ మద్యపానం కారణంగా అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. మద్యపాన నిషేధంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న కలెక్టరేట్ ముట్టడి



కార్యక్రమానికి ఎల్కతుర్తి మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. అదేవిధంగా అక్టోబర్ 7న నిర్వహించనున్న చలో అమరావతి కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అమరావతిలో నిర్వహించనున్న నూతన మండల జాతీయ సదస్సును విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు రావాలని సూచించారు. సీనియర్ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ మాట్లాడుతూ సంఘం చేపట్టే ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని అన్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టు ఫోరం నాయకులు బొంకూరి వంశీ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి చిలుముల వినోద్ మాదిగ, మండల నాయకులు అడ్డూరి నవీన్ మాదిగ, అల్లకొండ బాలు మాదిగతో పాటు ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా సొంత భూమిలో గద్దె నిర్మిస్తున్న సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలి

**●ప్రజావాణి మరియు గ్రీవెన్స్ "డే" లో ఫిర్యాదు చేసిన బాధితుడు మారంపల్లి నారాయణ**

**(జన సముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన మారంపల్లి నారాయణ మీడియా ముందు తన సమస్యను వెల్లడిస్తూ తన సొంత పట్టా భూమి సర్వే నంబర్ 463 లో 30 గుంటల భూమి కలదు. ఇదే గ్రామానికి చెందిన స్థానిక సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ కొందరు వ్యక్తులను తనతో వెంబడి వేసుకొని వచ్చి నా సొంత భూమిలో గద్దె నిర్మాణం చేపడుతున్నాడు. ఇదే అంశంపై పలుమార్లు ప్రజావాణి గ్రీవెన్స్ డె లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఇదే అంశంపై ఎస్పీకి పిర్యాదును ఎండార్స్ చేశారని అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్లో కలువని చెప్పారని తెలిపారు. అయితే పోలీసులను తహసీల్దార్ కార్యాలయం మండల పరిషత్ కూడ కలసి వివరాలు తెలిపినానని పేర్కొన్నారు. సర్పంచ్ చెవులమద్ధి శ్రీనివాస్ మల్యాల తహసిల్దార్ ను పోలీస్



స్టేషన్లో పోలీసులను మండల పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ ను నేను చొప్పదండి ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం మనిషిని అని నాకు మీరూ చెప్పినట్టు వినకపోతే అధికారులను ట్రాన్స్ఫర్ చేపిస్తానని బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదులో కూడ వెల్లడించడం జరిగిందని అన్నారు. ఇంత వరకు అధికారుల నుండి ఎలాంటి స్పందన గాని న్యాయం గాని జరగలేదని బాధితుడు వాపోయాడు. గత రెండు రోజుల క్రితం నా యొక్క సొంత భూమిలో స్థానిక సర్పంచ్ గద్దె నిర్మించడానికి పనులు మొదలు పెట్టాడు. సర్పంచి పదవిని అడ్డుపెట్టుకొని నేను చొప్పదండి ఎమ్మెల్యే మనిషినని



వాస్తవానికి చెవులమద్ది శ్రీనివాస్ చేసే ఆగడాలు బెదిరింపులు మోసాలు మాత్రం చొప్పదండి ఎమ్మెల్యే సత్యం గారికి తెలవదని బాధితుడు ఎమ్మెల్యేకు సూచించారు. సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని నా యొక్క సొంత భూమిలో నిర్మిస్తున్న గద్దెను ఆపాగలరని జిల్లా అధికారులను మండల అధికారులను కోరుతున్నానని తెలిపారు. నూకపల్లి గ్రామ సర్పంచ్ చెవుల మధ్య శ్రీనివాస్ నుండి నాకు ప్రాణభయం ఉందని నాకు ఏదైనా ప్రాణహాని జరుగుతే దానికి పూర్తి బాధ్యత శ్రీనివాస్ దే అని అధికారులకు విన్నవించుకుంటున్నానని తెలిపారు. అతని నుండి నాకు రక్షణ కల్పించగలరని జిల్లా అధికారులకు జిల్లా ఎస్పీకి గ్రీవెన్స్ డే లో పిర్యాదు చేశారు.

## కిరాణా మరియు బేకరీ షాపుల్లో తనిఖీలు

**గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా**



**ప్రతినిధి సెప్టెంబర్ 21**

రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ అండ్ గొల్లపల్లి బస్టాండ్ ఆవరణంలో కిరాణా షాపులు, బేకరీ షాపుల్లో పోలీసులు మరియు డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. వివరాల ప్రకారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కిరాణా షాపులు, బేకరీ, మరియు ఇతరత్రా షాపులలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు అమ్మినట్లయితే షాపు యజమానుల పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు ఈ యొక్క తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ బృందం తో కానిస్టేబుల్ సదుర్ల సతీష్ వారి వెంట ఉన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మికి ఘన సన్మానం

**కందుకూరు న్యూస్ (సెప్టెంబర్ 21)జనసముద్రం**

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం సాయి రెడ్డిగూడ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సన్మానం.. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్న భాగ్యలక్ష్మి టీచర్‌ను మహిళలు, టీ ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి భాగ్యలక్ష్మి టీచర్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

విద్యార్థుల్లో క్రమశిక్షణ, ప్రతిభ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఆమె ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

పాఠశాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధే గ్రామ అభివృద్ధికి పునాది అని కార్యక్రమంలో పేర్కొన్నారు.





విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు గ్రామస్థులు తమ సహకారాన్ని కొనసాగించాలని కోరారు.

భాగ్యలక్ష్మి టీచర్‌కు లభించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాయి రెడ్డిగూడ గ్రామానికి, పాఠశాలకు, విద్యార్థులకు గర్వకారణమని తెలిపారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు, టీ ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొని భాగ్యలక్ష్మి టీచర్‌కు అభినందనలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో గణనాథుడి నిమజ్జనం





**జై హనుమాన్ బాయ్స్ ఆధ్వర్యంలో వేడుకలు.. ఘనంగా అన్నదానం**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 21**

మౌలాలి వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా జై హనుమాన్ బాయ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుడి నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్



మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించగా, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు.

నిమజ్జనాన్ని పురస్కరించుకుని మండపం వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు భోజనం, తాగునీటి ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపాలతో మండపాన్ని అలంకరించడంతో భక్తులను ఆకట్టుకుంది. గణనాథుడి నామస్మరణలు, భక్తిగీతాలతో పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

అనంతరం భక్తులు "గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా" అంటూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.

ఈ కార్యక్రమంలో బారంగుల శివకుమార్, మేఘరాజు కౌశిక్, మేఘరాజ్ (లడ్డు), తుపాకుల సాయి చందు, పాలడుగు వర్షిత్, రామాయంపేట మణికంఠ, పాలడుగు జేసు, పాలడుగు దీక్షిత్, మల్యాల సాయి, కాట్రావత్ యశ్వంత్ రాథోడ్, తుపాకుల నవదీప్, పాలడుగు వరుణ్ తేజ్, కమ్మరి నవన్యాచార్య, తుపాకుల సాధన (లక్కీ), తుపాకుల కరుణశ్రీ, తుపాకుల సాయి లీల, తుపాకుల నిహాన్, తుపాకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపీ మండల అధ్యక్షునిగా నీలకంఠం పాండ్..

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

బీజేపీ నూతన తలకొండపల్లి మండల అధ్యక్షుడిగా నీలకంఠ పాండు ఏకగ్రీవ ఎన్నిక. జిల్లా ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా గోరటి నర్సిహ్మ బీజేపీ కండువా వేసి ప్రకటించడం జరిగింది

నాపై నమ్మకంతో నాకు అవకాశం కల్పించిన.. తల్లోజు ఆచారి. హృదయ పూర్వక ధన్యవాదములు

తలకొండపల్లి మండల భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా నీలకంఠ పాండు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నీలకంఠ పాండుకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన మండల అధ్యక్షుడు నీలకంఠ పాండు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, చెక్కల లక్ష్మణ్ మాజీ బీజేపీ అధ్యక్షులు రవి గౌడ్ వెంకట్రావు పెట్



సర్పంచ్ ఈ మహేష్. పోతూగంటి మహేష్. వెంకటేష్. శ్రీశైలం. కార్యకర్తలు పాల్గొని నూతన మండల అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు

# ఘనంగా కోండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకల్.



**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

స్వాతంత్ర సమరయోధుడు మాజీ మంత్రివర్యులు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ తొలి దశ మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ. వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడికి జోహార్లు జోహార్లు తెలుపుతున్నాము. సోమవారం ఆమనగల్లు పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ. విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఆత్మ శాంతి చేకూరాలని వర్ధంతి సందర్భంగా అన్ని రాజకీయ నాయకులు పార్టీలు పద్మశాలి నాయకులు పాల్గొన్నారు తెలంగాణ చేనేత ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు చేనేత సహకార సంఘం అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ఆమనగల్లు మండల తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు అవ్వారి శివలింగం. మున్సిపాలిటీ మాజీ వైస్ ప్రెసిడెంట్ భీమనపల్లి దుర్గయ్య. గుజ్జరి శ్రీనివాస్ .గుజ్జరి తిరుపతయ్య చిలువేరు వాసుదేవ్ చెరుకు రవి. పాండు గుజ్జరి తిరుపతయ్య భావండ్ల శంకర్ .అవ్వారి శ్రీశైలంగౌడ. సంఘం అధ్యక్షులు మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబరు చుక్క అల్లాజి. చెన్నకేశవులు .అందరూ పద్మశాలి నాయకులు తదితరులు పాల్గోన్నారు

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**





జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21, 2026:

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం నందులపల్లి గ్రామానికి చెందిన ఇందూరి నాగయ్య తన కుమారుడు తన భూమిలోకి రాకుండా అడ్డుకొని భయపెడుతున్నాడని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డుకు చెందిన గుర్రం అంకమ్మ తాను చుట్టూ రేకులతో తాత్కాలిక ఇల్లు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కల్లు సునీత తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరై బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, బిల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండలం గన్ పూర్ గ్రామానికి చెందిన కొట్టే అశోక్ తన తండ్రి పేరిట గల భూమి నిషేధిత జాబితాలో ఉందని, ఇట్టి భూమిని రికార్డుల ప్రకారం సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కవ్వాల్ గ్రామ సర్పంచ్ తమ గ్రామపంచాయతీలో స్థానికంగా లేని కొంతమంది వ్యక్తులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయంపై తగు విచారణ జరిపి ఓటరు జాబితా ప్రక్రియ సక్రమంగా చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండల కేంద్రానికి చెందిన జి. శైలజ తాను కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఫిజిక్స్ గెస్ట్ టీచర్ గా విధులు నిర్వహించానని, తనకు రావలసిన వేతనం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

అంతకుముందు జిల్లాలోని మందమర్రి మున్సిపల్ పరిధిలోని శ్రీపతి నగర్ లో అక్షర యూత్ గణేష్ మండలి వారు ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడిని మున్సిపల్ కమిషనర్ రాజలింగు తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక మండలి వారు మట్టి వినాయకుడిని పూజించడం సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో అన్ని గణేష్ మండళ్ల నిర్వాహకులు మట్టి వినాయకుని పూజించాలని తెలిపారు. వినాయక విగ్రహాల తయారీకి వినియోగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ రంగుల ద్వారా వాయు, జల, నేల కాలుష్యం జరుగుతుందని, ఈ కాలుష్యాన్ని నియంత్రించే మట్టి వినాయకులను పూజించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**





జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21, 2026:

జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి రహదారి భద్రత సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలు తగ్గించేందుకు, నివారణకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు, ఇతర రోడ్డు భద్రత సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రహదారులపై వాహనాలు నిలపకుండా రహదారులు భవనాలు, పోలీసు శాఖల ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలు, ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో, అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై సంచరించే పశువులను అందుబాటులో ఉన్న గోశాలకు తరలించాలని, నూతన గోశాల ఏర్పాటుకు భూమిని కేటాయించడం జరిగిందని త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలో 2026 సంవత్సరంలో ఇప్పటివరకు 429 ప్రమాదాలు జరిగాయని, ఈ ప్రమాదాలలో 95 మంది మృతి చెందారని తెలిపారు. జిల్లాలో ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి కన్నాల ప్రాంతంలో, నస్పూర్ లోని కలెక్టరేట్ కమాన్ ప్రాంతంలో రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అనంతరం మాదకద్రవ్యాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్య రహిత మంచిర్యాల జిల్లా సాధనలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 63 కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇందులో 133 మందిని అరెస్టు చేసి 35 మందిని డ్రగ్ డి-అడిక్షన్ కేంద్రాలకు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా మాధ్యమిక విద్యాధికారి ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో అబ్నార్మల్ బిహేవియర్ ఉన్న విద్యార్థులను గుర్తించి సంబంధిత ఎస్ హెచ్ ఓ కు సమాచారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల నియంత్రణపై క్విజ్, డ్రాయింగ్ మొదలగు పోటీలను నిర్వహించాలని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహించడం, పొగాకు సంబంధిత ఉత్పత్తులను అమ్మడం నిషేధించడం జరిగిందని, ఆ దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెడికల్, ఐటిఐ, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలలో నిత్యం మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులను గమనిస్తూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గంజాయి తదితర మొక్కల సాగు చేసే వారిని గుర్తించాలని తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో మెడికల్ షాప్ లను నిత్యం పర్యవేక్షించాలని, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించే షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి అడిక్షన్ కేంద్రాలలో అవసరమైన కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జన ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యం : జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్

**•సమాజంలో సమానత్వం, గౌరవం, వివక్ష రహిత వాతావరణానికి పోలీసుల వినూత్న ముందడుగు**






జగిత్యాల జిల్లా ( జనసముద్రం న్యూస్)

గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిమజ్జనోత్సవ బందోబస్తులో ట్రాన్స్‌జెండర్లను భాగస్వామ్యం చేస్తూ ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహించే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ గారు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించిన ఎస్పీ గారు, గణేశ్ నిమజ్జనోత్సవ బందోబస్తులో ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహించనున్న 17 మంది ట్రాన్స్‌జెండర్లకు టీ-షర్ట్‌లను అందజేశారు.అనంతరం వారికి విధుల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు, మార్గదర్శకాలను అందించారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు, గణేష్ విగ్రహాలు తరలివచ్చే ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ సిబ్బందితో కలిసి ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ నియంత్రణ విధుల్లో పాల్గొంటారని తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, గణేశ్ నిమజ్జన బందోబస్తులో ట్రాన్స్‌జెండర్లను భాగస్వామ్యం చేయడం ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి గౌరవం, మర్యాద, సమానత్వం కల్పించాలనే సానుకూల సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం లభించాలనే ఉద్దేశంతో పోలీస్ శాఖ తరఫున ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి బాధ్యతాయుతమైన విధుల్లో వారు పోలీస్ సిబ్బందితో కలిసి పనిచేయడం అభినందనీయమని తెలిపారు.

జిల్లాలో గణేశ్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ విస్తృతమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టిందని తెలిపారు. నిమజ్జన మార్గాల్లో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం, ట్రాఫిక్‌ను సజావుగా కొనసాగించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.గణేశ్ నిమజ్జనోత్సవానికి వచ్చే భక్తులు, ప్రజలు పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పీ పురుషోత్తం రెడ్డి,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ట్రాన్స్‌జెండర్ల పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తుతో చెలగాటం ఆపాలి: డీవైఎఫ్ఐ లిక్కి బలరాజు.

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 21.



యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్య, ఉపాధి సమస్యలను పరిష్కరించడంలో పాలకులు తగిన చర్యలు తీసుకోవడం లేదని డీవైఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ, జిల్లా అధ్యక్షుడు లిక్కి బాలరాజు అన్నారు. సోమవారం పినపాక మండలం, ఈ.బయ్యారంలో జరిగిన యువజన మహాసభలో మాట్లాడుతూ దేశానికి యువశక్తి అతిపెద్ద బలమని చెప్పే పాలకులు, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చే హామీలను అమలు చేయాలని, విద్యావకాశాలను పెంచడంతో పాటు ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని నాయకులు కోరారు.యువత ప్రభుత్వ విధానాలను ప్రశ్నించాలని, విద్య, ఉద్యోగం, ఉపాధి, సామాజిక న్యాయం కోసం చైతన్యంతో ఉద్యమించాలని కాళంగి హరికృష్ణ, లిక్కి బాలరాజు పిలుపునిచ్చారు. సోషల్ మీడియాను ప్రజా సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఉపయోగించాలని సూచించారు.యువత హక్కుల పరిరక్షణ, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల కోసం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ మహాసభలో యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యదర్శిపై దాడి... పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.





జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి,సెప్టెంబర్ 21.

పినపాక మండలం, జనంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్.కె ఖాజా హుస్సేన్ విధులు నిర్వహిస్తుండగా దుర్భాషలాడి, బెదిరించి, శారీరకంగా దాడి చేశారంటూ బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.తన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం సెప్టెంబర్ 21న మధ్యాహ్నం 3 గంటల సమయంలో జానంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ తో కలిసి విధులు నిర్వహిస్తుండగా గంగిరెడ్డి నిశాంత్ రెడ్డి, (తండ్రి వెంకట్ రెడ్డి) అక్కడికి వచ్చి "నీ సంగతి ఏంటో చూస్తా, బయటకు రా" అంటూ దుర్భాషలాడుతూ గట్టిగా అరిచి భయభ్రాంతులకు గురిచేశారని, అనంతరం కార్యాలయం బయటకు వచ్చిన సందర్భంలో తాను ప్రభుత్వ ఉద్యోగినని తెలిసి కూడా శారీరకంగా నెట్టివేసి దాడికి పాల్పడ్డారని ఆరోపించారు.

**భయభ్రాంతులకు గురైన పంచాయతీ కార్యదర్శి :**

ఈ ఘటనతో కార్యాలయంలో భయానక వాతావరణం నెలకొందని, ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించడం, బెదిరించడం అత్యంత తీవ్రమైన విషయమని పేర్కొన్నారు. గతంలో కూడా పలువురు కార్యదర్శులపై దురుసుగా ప్రవర్తించారని తెలిపారు.కావున నిందితుడిపై భారతీయ న్యాయ సంహిత 2023 ప్రకారం సెక్షన్ 132, 221, 351, 352 కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, తనకు రక్షణ కల్పించాలని, ప్రత్యక్ష సాక్షులైన పంచాయతీ సిబ్బంది వాంగ్మూలాన్ని నమోదు చేయాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ను కోరారు.

# వినాయకుని పూజలో గోలి శ్రీనివాస్ రెడ్డి.





జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

వినాయక చవితి సందర్భంగా ఆమనగల్లు పట్టణంలో బుద్దినాథ్ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి పుష్పాలు,కొబ్బరికాయలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని వినాయకుడిని పూజించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు అతిథులను శాలువాలతో సత్కరించారు..

ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్,కోట శ్రీనివాస్,చుక్క నిరంజన్,సురమల్ల సుభాష్,చందు,కుడుముల శ్రీనివాస్ రెడ్డి,అనంతుల సైదులు,శ్రీశైలం,గుత్తి బాలస్వామి, రాములు, నిర్వాహకులు సతీష్,కిరణ్, బుజ్జి,చింటు,గణేష్,కార్తిక్,భరత్,వస్పుల కృష్ణ,శివ. తదితరులు పాల్గొన్నారు.

# జై శ్రీరామాలయ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

జన సముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి





సెప్టెంబర్ 21 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని చింతగూడ గ్రామంలో జై శ్రీ రామాలయ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి చింతగూడ గ్రామ ప్రజలందరూ హాజరై వినాయకుడి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో జై శ్రీ రామాలయ యూత్ సభ్యులు మునేసుల శంకరయ్య జాడి భూమేష్ నేత లాకఆవత్ శ్రీనివాస్ అల్లూరి మనోజ్ నేత దుర్గం అభిషేక్ దుర్గం వంశీకృష్ణ లాకావత్ వెంకటేష్ జాడి శివాజీనేత కండ్లే ప్రణయ్ కుమార్ మరియు యూత్ సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# బిలోలిలో అర్హులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ...



**●సంక్షేమ ఫలాలు మరింత చేరువ!**

**లోకేశ్వరం, సెప్టెంబర్ 21 (జన సముద్రం):**
లోకేశ్వరం మండలంలోని బిలోలి గ్రామంలో అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలు సంపూర్ణంగా చేరువ చేసే లక్ష్యంతో సోమవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ టీ.నివేదిత రాజశేఖర్‌రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో, లబ్ధిదారులకు స్వయంగా కొత్త కార్డులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అత్యంత పారదర్శకంగా అందడంలో రేషన్ కార్డులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని నొక్కిచెప్పారు. నూతన కార్డుల మంజూరు ద్వారా ఇకపై లబ్ధిదారులకు సకాలంలో నాణ్యమైన నిత్యావసర సరుకులు అందుతాయని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కదారి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి బి. ప్రత్యూష, జీపీ ఓ మహేందర్, రేషన్ డీలర్ నర్సింగ్‌రావు, గ్రామ పెద్దలు, వీడీసీ సభ్యులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా పోలీస్ కార్యాలయంలో గణనాథునికి ప్రత్యేక పూజలు

**●భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన కార్యక్రమం.**



**జనసముద్రంరాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూవిఘ్నేశ్వరుడు ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలను ప్రసాదించాలని, ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది చేపట్టిన ప్రతి కార్యం ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా ఆశీర్వదించాలని మహాగణపతిని ప్రార్థించినట్లు తెలిపారు.గత ఏడు రోజులుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విశేష పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శోభాయాత్రను ప్రారంభించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని డప్పు వాయిద్యాల నడుమ కోలాటాలు, ఆటపాటలతో గణనాథునికి వీడ్కోలు పలికారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడంలో సహకరించిన పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ లు, సి.ఐ లు ఆర్.ఐ లు,ఎస్.ఐ లు, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సరూర్‌నగర్ సర్కిల్‌లో ఈడీ ఆకస్మిక తనిఖీలు

**అక్రమ మోటార్ వినియోగానికి రూ.5 వేల జరిమానా**

**తాగునీటితో ఫ్లోర్ కడిగిన వినియోగదారుడికి రూ.వెయ్యి జరిమానా**

**నీటి వృథాపై సరఫరా వేళల్లో తనిఖీలు ముమ్మరం**

జలమండలి మల్కాజిగిరి రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ సంబంధిత సీజీఎం, జీఎం, డీజీఎంలతో కలిసి సోమవారం సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

దిల్‌సుఖ్‌నగర్ ఎస్‌కే నగర్‌లోని ఇంటి నంబర్ 17-30 (జూచీ చీశీ. 024275897) వద్ద అక్రమంగా మోటార్ వినియోగిస్తున్నట్లు గుర్తించి రూ.5 వేల జరిమానా విధించారు. అల్కాపురి యాదవ్‌నగర్‌లో (జూచీ చీశీ. 024421661) తాగునీటితో ఫ్లోర్ శుభ్రం చేస్తూ నీటిని వృథా చేసిన వినియోగదారుడికి రూ.వెయ్యి జరిమానా విధించారు.

నిర్మాణాలు, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న కనెక్షన్ల కేటగిరీలను ఈడీ పరిశీలించారు. యాదవ్‌నగర్ కాలనీలో పైప్‌లైన్ లీకేజీని గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అధికంగా ట్యాంకర్లు బుక్ చేస్తున్న వినియోగదారుల ఇళ్లను కూడా పరిశీలించారు. బోరు నీటి లభ్యత తక్కువగా ఉండటం, అవసరానికి తగిన పరిమాణంలో కనెక్షన్లు లేకపోవడం, ఇంకుడు గుంతల నిర్వహణ సరిగా లేకపోవడాన్ని గుర్తించారు. ఇంకుడు గుంతలను సక్రమంగా నిర్వహించి, పైకప్పు వర్షపు నీటిని వాటిలోకి మళ్లించాలని వినియోగదారులకు సూచించారు.

నీటి సరఫరా సమయంలో డీజీఎంలు, మేనేజర్లు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఈడీ ఆదేశించారు. అక్రమంగా మోటార్లు వినియోగించినా, తాగునీటిని వృథా చేసినా నిబంధనల ప్రకారం జరిమానాలు విధించాలని స్పష్టం చేశారు.

# భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి రుద్రాభిషేకం,గణపతి సూక్త అర్చనలు

**మహా గణపతికి రూ.1,116 ధనమాల సమర్పణ**

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 21 (జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానం శివాలయంలో విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా సోమవారం విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ అర్చకులు శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో రుద్ర నమక చమకాలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వర స్వామివారికి గణపతి సూక్త మంత్రోచ్చారణల మధ్య అభిషేకం, అర్చనలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు.పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా పొన్నగంటి గోపమ్మ విఘ్నేశ్వర స్వామివారికి రూ.1,116 (వెయ్యి నూట పదహారు రూపాయలు) ధనమాల సమర్పించారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన, ఋషి, విజయశ్రీ, సాయిని రవీందర్ రావు, పద్మ, కోడం రమేష్, జ్యోతి, సౌమ్య, పెండ్యాల రవీందర్, సులోచన, అనిల్, అంబాల నాగరాజు, పొన్నగంటి గోపమ్మ, అంబాల మహేందర్‌తో పాటు భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించిన సబ్సిడీ ఉలవలను రైతులు వినియోగించు కోవాలి యనమల మదన్మోహన్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 21**
లక్కిరెడ్డిపల్లి మండలం దప్పేపల్లి గ్రామంలో రైతు సేవ కేంద్రంలో మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు తక్కువ ధరకే నాణ్యమైన సబ్సిడీ ఉలవలను అర్హులైన రైతులందరు వినియోగించుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మదన్మోహన్ పేర్కొన్నారు

యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ... ప్రభుత్వం అందించే తక్కువ ధర కలిగిన నాణ్యమైన సబ్సిడీ ఉలవలు ప్రతి గ్రామంలోనూ రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉంటాయి. కావున అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు అర్హులైన తప్పేపల్లి గ్రామ రైతులందరికీ మదన్ చేతుల మీదుగా పంచిపెట్టారు

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంబా బత్తిన రెడ్డయ్య, గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్,గ్రామ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, యూనిటీ ఇంచార్జ్ బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, ఆనంద్, ముమ్మనబోయిన ఓబులేసు, లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు సోడి పూజ,నంబర్ ఓబులేసు, ఆది, రెడ్డయ్య,రమేష్,దప్పేపల్లి గ్రామం,టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# అమరావతి పార్టీ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శరత్ బాబు నియామకం

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 21;**
ఏపీ రాష్ట్ర అమరావతి పార్టీ ఉపాధ్యక్షుడిగా శరత్ బాబు ను నియమిస్తూ అధిష్టానం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ అయిన శరత్ బాబు డబుల్ డిగ్రీ, డబుల్ ఎంఏ బిఇడి పూర్తి చేశారు. ఈ సందర్భంగా శరత్ బాబు అమరావతి పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ.. అమరావతి పార్టీ తోనే సమగ్ర అభివృద్ధి, సమాన అవకాశాలు సాధ్యమన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నట్లు.. విద్య అనేది ఒక వెలుగు , ఆ వెలుగు ప్రతి ఇంటికి చేరితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమని అని శరత్ బాబు అన్నారు.



శరత్ బాబు,
అమరావతి పార్టీ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు.

# కూచిపూడి నృత్యాలతో అలరించిన ఏకదంత వార్షికోత్సవ వేడుకలు







**మల్కాజిగిరి21 సెప్టెంబర్ (జనసముద్రం న్యూస్):**
ఓల్డ్ మల్కాజిగిరిలోని బాల సరస్వతి నగర్‌లో ఏకదంత ఫ్రెండ్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ 6వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 21న నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నికిత, తన్వి, వర్ష సంప్రదాయ నృత్యరీతిలో అందించిన ప్రదర్శనలతో కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. కళాకారుల నృత్య ప్రదర్శనలను స్థానికులు, కళాభిమానులు ఆసక్తిగా తిలకించారు.అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. 2021లో స్థాపించబడిన ఏకదంత ఫ్రెండ్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ 2024లో 760/2024 రిజిస్ట్రేషన్ నంబర్‌తో నమోదైంది.అసోసియేషన్ అధ్యక్షుడు గిరి సాయి కుమార్, ఉపాధ్యక్షుడు గజుల హరీష్ ఆధ్వర్యంలో 6వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న భాగ్యలక్ష్మి కి ఘన సన్మానం

**గ్రామ మహిళల అభినందనలు.. ఆనందం వ్యక్తం చేసిన మహిళలు**



**కందుకూరు న్యూస్ (సెప్టెంబర్ 21)జనసముద్రం**
రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం సాయిరెడ్డిగూడ గ్రామానికి చెందిన ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడంతో గ్రామ మహిళలు ఆమెను ఘనంగా సన్మానించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న భాగ్యలక్ష్మి సేవలను మహిళలు కొనియాడారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం గ్రామానికి, పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి టీచర్ ను శాలువా, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆమెకు అవార్డు రావడం పట్ల గ్రామ మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇదే స్ఫూర్తితో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

# నూతన వస్త్ర బహూకరణ వేడుకకు హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి నందిగామ**



నందిగామ : నందిగామ పట్టణం చందాపురం క్రాస్ రోడ్డు శ్రీరస్తు కళ్యాణమండపం నందు సోమవారం నాడు చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామానికి చెందిన సవలం బాలకృష్ణ గారి చిరంజీవుల నూతన వస్త్ర బహూకరణ వేడుకకు హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి చిరంజీవులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అర్చక హృదయ నేత స్వర్గీయ గంగు భానుమూర్తి గారికి శ్రద్ధాంజలి.

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**




అర్చకులు ముఖ్యంగా ధూప దీప నైవేద్యం అర్చకులకు అండగా ఉంటూ వారి కోసం అవిశ్రాంత పోరాటం చేసి అర్చకుల హక్కులను కాపాడి వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషించిన తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ పూర్వ అధ్యక్షులు స్వర్గీయ గంగు భానుమూర్తి గారికి శ్రద్ధాంజలి నటిస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ కార్యదర్శి బుక్కపట్నం. రామా చార్యులు తెలిపారు.

డి డి ఎన్ సభ్యుల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల లో పర్యటించి అర్చకుల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చలు జరిపి అర్చకులకు మేలు చేసిన బ్రాహ్మణ శ్రేయోభిలాషి శ్రీ భానుమూర్తి మాకు అత్యంత ఆప్తులని రామా వజ్జల పేర్కొన్నారు.

డి డి ఎన్ ప్రస్తుత పాలకవర్గం భానుమూర్తి గారి ఆశయాలను కొనసాగించాలని రామా వజ్జల ఆకాంక్షించారు.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

## జేసి మొగిలి వెంకటేశ్వర్లు





**నెల్లూరు, సెప్టెంబర్ 21: జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జేసి మొగిలి వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జేసి మొగిలి వెంకటేశ్వర్ల తో పాటు డిఆర్వో విజయకుమార్, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ నిర్వహించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు.

పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సదుపాయం, ఉచిత భోజన ఏర్పాట్లు కల్పించింది. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అర్జీదారులకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని అర్జీ అందజేత

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 21;**

మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ నందు గల వి. వి. న్. గ్రార్డెన్ లోని కళ్యాణ మండలం నందు మాచర్ల నియోజకవర్గం స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పల్నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్లా కి, కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వారికి రోడ్లు మరియు డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ అర్జీ అందజేయడం జరిగింది. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ పై పీడి. యాక్టివ్ కింద కేసు నమోదు చేయాలని పలువురు ప్రజా సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు.



కలెక్టర్ కృతిక శుక్లా కి అర్జీ అందజేస్తున్న పేరుపోగు జార్జి

# నరసాపురం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఘనంగా బ్రహ్మశ్రీ గురజాడ అప్పారావు 164వ జయంతి వేడుకలు





**నరసాపురం సెప్టెంబర్ 21 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

కవి పితామహులు బ్రహ్మశ్రీ గురజాడ అప్పారావు 164వ జయంతి సందర్భంగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి చైర్మన్, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, రాష్ట్ర మైనారిటీ సలహాదారు ఎం.ఏ. షరీఫ్ మాట్లాడుతూ, గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తన రచనల ద్వారా సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చి, సమాజంలో మార్పు కోసం ప్రజలను ఆలోచింపజేసిన మహనీయుడు గురజాడను కొనియాడారు. ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని తెలిపారు. గురజాడ అప్పారావు జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తెలుగు సాహిత్యానికి, ఆయన సేవలకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు. నరసాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, గురజాడ అప్పారావు తెలుగు భాష, సాహిత్యం, సమాజ అభ్యున్నతికి చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. "దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్" అనే మహోన్నత సందేశం ద్వారా మానవతా విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యతను ప్రజల్లో పెంపొందించారని తెలిపారు. గురజాడ ఆశయాలను నేటి యువతకు చేరువ చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ఈ సందర్భంగా ఇరువురు నాయకులు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మీ నాయకర్







**- ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే నాయకర్**

**- సమస్యలు పరిష్కారం దిశగా వడివడిగా అడుగులు**

**నరసాపురం సెప్టెంబర్ 21 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సోమవారం 'ఇంటింటికి మీ నాయకర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. నరసాపురం పట్టణంలోని 17, 18వ వార్డుల్లో ఎమ్మెల్యే నాయకర్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రతి గడపకు వెళ్లి ప్రజలను నేరుగా కలిశారు.

వారి సమస్యలు, ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఎదురవుతున్న సమస్యలపై ప్రజలు అందించిన వినతులను పరిశీలించారు.

ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యల పరిష్కారంలోఎలాంటిజాప్యంఉండకూడదని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను అనారోగ్యం నుండి కాపాడాలి

## ప్లాస్టిక్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలి : సీపిఐ పార్టీ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**నర్సరావుపేట, సెప్టెంబర్ 21;**



ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా, ప్లాస్టిక్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహంకాళి సుబ్బారావు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ చిన్న జాన్ షైదా, ఏపీ రైతు సంఘం ఏరియా కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ ని నిషేధించాలని కోరుతూ జీవోలు ఇవ్వడం జరిగింది.

ప్లాస్టిక్ కంపెనీవారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ ని విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారు. చాలామంది ప్లాస్టిక్ మీద పరిశోధనలు చేసి ప్లాస్టిక్ వాడడంవలనప్రజలుక్యాన్సర్ బారిన పడుతున్నారని, పర్యావరణం దెబ్బతింటుందని చెప్పడం వలన ప్రభుత్వాలు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తూ అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. కానీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు అని ప్లాస్టిక్ బాటిల్స్, సంచులు ఇవన్నీ కూడా భూమిలోకి వెళ్లి కలవడం వలన భూమిలోకి వెళ్లి పర్యావరణం దెబ్బతిస్తుంది, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, సంచులు మళ్లీ రీసైక్లింగ్ చేయడం వలన అప్పటివరకు మురికి కాలువలో ఉన్న బాటిల్స్, వ్యర్థ పదార్థాలు అన్ని కలవడం వలన వాటి స్వరూపం మారి ప్రజల అనారోగ్యాన్ని గురి చేసే విధంగా మారుతుంది. కావున ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని మరియు ప్లాస్టిక్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రజల పక్షాన కోరుతుంది.

# సమానత్వం, చైతన్యం, మానవతా విలువల పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## సామాజిక చైతన్యానికి, వాడుక భాషకు గురజాడ రచనలు ప్రతీక:జేసి మొగిలి వెంకటేశ్వర్లు

**నెల్లూరు, సెప్టెంబర్ 21: జనసముద్రం జిల్లా ప్రతిని ధి.**

గురజాడ సాహిత్యాన్ని, సామాజిక దృక్పథాన్ని స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వం, చైతన్యం, మానవతా విలువల పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జేసి మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు.

సోమవారం గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో డిఆర్వో విజయ కుమార్ తో కలసి గురజాడ అప్పారావు చిత్రపటానికి జేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.





**ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ**

1862 సెప్టెంబర్ 21న విశాఖ జిల్లా ఎస్.రాయవరం ప్రాంతంలో జన్మించిన గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యానికి విశిష్ట సేవలందించారన్నారు. సామాజిక దురాచారాలను ప్రశ్నిస్తూ, ప్రజల్లో చైతన్యం కలిగించేలా రచనలు చేసిన మహాకవి గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యే వాడుక భాషలో రచనలు చేస్తూ తెలుగు సాహిత్యంలో కొత్త ఒరవడికి గురజాడ బాటలు వేశారని పేర్కొన్నారు. వాడుక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తితో కలిసి వాడుకభాష వ్యాప్తికి కృషి చేశారని తెలిపారు. గురజాడ రచించిన 'కన్యాశుల్కం' నాటకం తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని జేసి పేర్కొన్నారు. ఆనాటి సమాజంలో నెలకొన్న కన్యాశుల్కం, వేశ్యావృత్తి వంటి దురాచారాలను ప్రశ్నిస్తూ సామాజిక సంస్కరణకు దోహదపడేలా ఈ నాటకాన్ని రచించారని తెలిపారు. గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు వంటి పాత్రలు తెలుగు సాహిత్య, నాటక రంగంలో చిరస్మరణీయంగా నిలిచాయని అన్నారు. 'దేశమును ప్రేమించుమన్నా' వంటి దేశభక్తి గీతాలతో ప్రజల్లో దేశాభిమానం, సామాజిక బాధ్యతనుపెంపొందించేసందేశాన్నిఅందించారన్నారు. 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ' వంటి రచనల ద్వారా కూడా సామాజిక దురాచారాలపై తనదైన శైలిలో స్పందించారని తెలిపారు.

సాహిత్యాన్ని కేవలం వినోదానికి పరిమితం చేయకుండా సమాజంలోని సమస్యలను ప్రతిబింబించేసాధనంగాగురజాడ వినియోగించారని తెలిపారు. హేతుబద్ధమైన ఆలోచన, సామాజిక చైతన్యం, మానవతా దృక్పథం వంటి విలువలను ఆయన రచనలు నేటి తరానికి కూడా అందిస్తున్నాయని పేర్కొన్నారు.

గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఆయన సాహిత్యాన్ని,సామాజికదృక్పథాన్ని స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వం, చైతన్యం, మానవతా విలువల పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జేసి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సెట్నెల్ సి ఈ ఓ నాగేశ్వర రావు, టూరిజం ఆఫీసర్, ఎస్ కె అలీ, మెప్మా పీడి కిరణ్ కుమార్, మ్యూజిక్ కాలేజ్ ప్రిన్సిపల్ పినాక పాణి,కలెక్టరేట్ ఏవోచంద్రశేఖర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు టిడ్కో గృహ సముదాయంలో అభివృద్ధి పండుగ







**నెల్లూరు, సెప్టెంబర్ 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

రాష్ట్రంలోని టిడ్కో కాలనీలలో మొట్టమొదటగా నిర్మించిన శ్రీవారి ఆలయాన్ని సోమవారం ఆత్మకూరులో అంగరంగ వైభవంగా ప్రారంభించిన మంత్రులు మహా కుంభాభిషేక వేడుక,భక్తుల జయజయద్వానాలతో మార్మోగిన ఆత్మకూరు టిడ్కో కాలనీ ఆత్మకూరు టిడ్కో ప్రాంగణంలో రూ. 75 లక్షలతో నిర్మించిన శ్రీవారి ఆలయాన్ని ప్రారంభించిన మంత్రులు ఆనం, నారాయణ, పార్థసారథి, ఎంపీ బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్ల, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి శ్రీ కోదండరామాలయంలో మహాకుంభాభిషేక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు టిడ్కో వాసుల తాగునీటి కోసం 1 కోటి నుడా నిధులతో పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు పెరుమాళ్లపాడు, అన్నారెడ్డిపాళెంమక్తాపురంలో సుమారు7కోట్లతోనూతన సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేసిన మంత్రులు

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన..

**- హమార ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని**

**- జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా కు దళిత ప్రజా సంఘాలు నాయకులు విజ్ఞప్తి**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**మాచర్ల, సెప్టెంబర్ 21;**







ఇటీవల సెప్టెంబర్ నెలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై సోషల్ మీడియా మరియు పుస్తక ప్రచురణ ద్వారా అంబేద్కర్ కల్పిత నాయకుడని, అత్యంత అభ్యంతరకర, అవమానకర వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని, సోషల్ మీడియా ఖాతాలను నిలిపివేయాలని, అతనిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పల్నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృత్తికా శుక్లా కు దళిత ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. అలాగే పిఎం విశ్వకర్మ యోజన పథకం కింద అర్హులైన 18 రకాల చేతి వృత్తిదారులకు సమగ్ర విచారణ జరిపి సర్టిఫికెట్లు, ఐడి కార్డ్స్ మంజూరు చేయాలని, కోరుతూ సోమవారం మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ బోటిమీద గల వివిఎన్ గార్డెన్ కళ్యాణమండపం నందు జరిగిన మాచర్ల నియోజకవర్గ స్థాయి మెగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు కలెక్టర్ ను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆమెకు అందజేశారు.

వినతి పత్రాన్ని అందజేసిన వారిలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, దళిత బహుజన బీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు, పల్నాడు జిల్లా బీసీ నవచైతన్య వేదిక అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య సీనియర్ దళిత నాయకుడు కడియం అన్నారావు తదితరులు ఉన్నారు అనంతరం పలు ప్రజా సమస్యలను బాధితులతో కలిసి వారు కలెక్టర్కు అర్జీలు అందజేశారు.

# పోస్టుల సంఖ్య, వయోపరిమితి పెంచాలని

## వినతి పత్రం అందజేత

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**నర్సరావుపేట, సెప్టెంబర్ 21;**

ఎస్సై ,కానిస్టేబుల్ పోస్టుల సంఖ్య పెంచాలని, వయోపరిమితిని పెంచాలని కోరుతూ ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



## కంభంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను విజిట్ చేసిన డిఎంహెచ్ఓ

## ఆరోగ్య కేంద్రం లో పచ్చని మొక్కలు నాటాలి : డిఎంహెచ్ఓ





**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల మండలం, సెప్టెంబర్ 21:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలంలోని కంభంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి ఎం హెచ్వో డాక్టర్ సిహెచ్ రత్న మన్మోహన్ సోమవారం విజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్వో మాట్లాడుతూ.. కంభంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లాలో మొదటి స్థానంలో ఉందని, అలాగే స్టేట్ లో కూడా ఉండాలని, డాక్టర్ వెస్లీ ని, అరుణ్ ని సూచనలిస్తూ అభినందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్రీన్ గా ఉండాలని, మొక్కలు పెంచాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరగాలని, అలాగే వాక్సినేషన్ 100% జరగాలని, ప్రతినెల ఏఎన్ సి చెకప్స్ జరగాలని, ఇప్పుడు జరుగుతున్న ఎల్ సి డి సర్వేలో మచ్చలవాలని గుర్తించి తగు ట్రీట్మెంట్ ఇవ్వాలని, ఓవరాల్ గా 100% టార్గెట్స్ సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ ని డాక్టర్ వెస్లీ శాలువాతో సత్కరించారు. వెస్లీ మా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ ఫలితమే జిల్లా ఫస్ట్ వచ్చిందని చెప్పారు. అలాగే స్టేట్ ఫస్ట్ కూడా సాధించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ నరసింహారావు, హెచ్ఎస్ బి.వి.రావు, హెచ్ వి రమాదేవి , యు డి సి భాను, ఎల్టి శ్రీనివాసరావు. హెల్త్ అసిస్టెంట్ మురళీధర్, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మాచర్ల నియోజకవర్గంలో 282 ఫిర్యాదులు

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 21**



మాచర్ల: ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో భాగంగా మాచర్ల నియోజకవర్గంలో ఒక నెలలో నాలుగు పర్యాయాలు కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి మొత్తం 282 దరఖాస్తులు స్వీకరించారు.

మాచర్ల రూరల్ మండలం నుంచి అత్యధికంగా 111 దరఖాస్తులు అందగా, మాచర్ల అర్బన్ మండలం నుంచి 75, రెంటచింతల నుంచి 32, దుర్గి నుంచి 31, వెల్దుర్తి నుంచి 25, కారంపూడి మండలం నుంచి 8 దరఖాస్తులు వచ్చాయి.

ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## రైతులు వరిలో చీడపీడల పట్ల అప్రమత్తంగా ఉండాలి : మానుకొండ శ్రీనివాస్



**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 21/ జనసముద్రం న్యూస్ :**

ప్రస్తుతం ఎల్-నినో ప్రభావంతో వరి పంటలో చీడపీడల ఉధృతి పెరుగుతోందని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. మానుకొండ శ్రీనివాస్ సూచించారు. స్థానిక మండలంలోని పురుషోత్తమపట్నం, చిన్నకొండెపూడి, రఘుదేవపురం, రాపాక గ్రామాల్లో ఏఓ గౌరీ దేవి, రైతులతో కలిసి ఆయన పొలాలను పరిశీలించారు. సాంబ మసూరి, కూనారం, పూళ్ల, మారుటేరు రకాలలో ఎర్రనల్లి, ఆకుముడత, పాముపొడ తెగులు మరియు పొటాషియం లోపం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వాటి నివారణ కొరకు తగు సూచనలు రైతులకు తెలిపారు.

## రఘుదేవపురంలో ఉచిత గుండె వైద్య శిబిరం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 21/ జనసముద్రం న్యూస్ :**



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్థానిక మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రఘుదేవపురంలోని డాక్టర్ రమేష్ బాబు ఆసుపత్రిలో ఉచిత గుండె వ్యాధుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని తహసీల్దార్ అంకం శ్రీనివాస్ ప్రారంభించగా, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ తరుణ్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అద్దేపల్లి నరేష్ రాజుల పర్యవేక్షణలో డాక్టర్ హర్ష, డాక్టర్ భార్గవ్ 103 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఈసీజీ, టుడిఈకో పరీక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్ భవాని బృందంతో పాటు రెడ్ క్రాస్ సభ్యులు ఎస్. సుధాకర్, కె.వి. రమణ, ఎం. మహాలక్ష్మి, పద్మావతి, బి. భాస్కర్ రావు, ఎం. త్రిమూర్తులు, బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల పట్టణంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం..!



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 21:**

మాచర్ల పట్టణంలో సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. నియంత్రణ కోల్పోయిన ద్విచక్ర వాహనం డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడిని మాచర్ల పట్టణంలోని 9వ వార్డు కి చెందిన శంకర్‌గా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి, క్షతగాత్రులను హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలపాలైన వారిలో ఒకరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాద తీవ్రతతో ఘటనా స్థలంలో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ద్విచక్ర వాహనం అదుపుతప్పడానికి కారణం ఏమిటి, ప్రమాద సమయంలో వాహనం వేగం ఎంత, తదితర అంశాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెలువడాల్సి ఉంది.

## కొవ్వలి రామ్మోహన్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన నరసాపురం డిఎస్పి, సిఐ

**నరసాపురం సెప్టెంబర్ 21 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**



పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం డీఎస్పీ సుధాకర్, రూరల్ సీఐ నాగరాజు ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామ్మోహన్ నాయుడు పోలీసు అధికారులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా పరస్పరం ఆత్మీయంగా మాట్లాడుకుని, నరసాపురం ప్రాంతానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.

## భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ గణపతి హోమం

- మంత్రముగ్ధులను చేసిన చిన్నారుల భరతనాట్యం
- నేడు నిమజ్జనోత్సవం

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 21 ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమల ఆర్చ్ గేట్ సెంటర్‌లో 13వ వార్షికోత్సవ గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభ మధ్య జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆర్చ్ గేట్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం ఎంతో కన్నులపండువగా నిర్వహించారు. ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఆదివారం రాత్రి స్వామివారి మండపంలో చిన్నారి బాలికలు ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శన భక్తులను ఎంతగానో అలరించింది. శాస్త్రీయ నృత్య రీతులతో బాలికలు చేసిన ఈ ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. చిన్నారులు ఎంతో చక్కటి హావభావాలతో అద్భుతమైన ప్రతిభ కనబరిచి



శ్రీ లక్ష్మీ గణపతి హోమం చేస్తున్న భక్తులు

నాట్యం చేయడం పట్ల అక్కడున్న భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అద్భుత ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి, వారికి స్వామివారి జ్ఞాపికను అందజేశారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆర్చ్ గేట్ ప్రాంతం అంతా పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణంతో



చిన్నారులను సన్మానించి స్వామివారి మెమొంటోని అందజేస్తున్న ఆర్చ్ గెట్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

కళకళలాడింది.

గణపతి నవరాత్రి ఉత్సవాలు నేటితో ఘనంగా ముగియనున్నాయి.

ఈ సందర్భంగా స్వామివారిని రకరకాల పూలతో అలంకరించి,చిత్రవిచిత్ర వేషధారణలతో పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేయనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజల వద్దకే పాలనా నినాదంతో ప్రభుత్వం..!

### -ఎమ్మెల్యే జూలకంటి..!

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 21**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు నినాదమైన ప్రజల వద్దకే పాలన కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక వివిఎన్ గార్డెన్ నందు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు.

**అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..**

సుపరిపాలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారని తెలిపారు. నిత్యం



ప్రజా సమస్యలపై అధికారులతో కూటమి పార్టీల నాయకులతో ప్రజా గ్రీవెన్స్ నిర్వహించి, తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని వివరించారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా గడిచిన రెండేళ్ల పాలనలో వేల కోట్లతో జల్ జీవన్ మిషన్, అమృత్ స్కీం, వరికపూడిశెల ప్రాజెక్టులన్నీ పట్టాలెక్కయని ఆయన వెల్లడించారు. మండాది, పట్లవీడు గ్రామాల మధ్య 500 ఎకరాల్లో టెక్స్టైల్



పార్క్, 800 ఎకరాల్లో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపనలు జరుగుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి కృష్ణప్రియ,డిఆర్ఓ అద్దెయ్య, ఆర్డీవో మురళీకృష్ణ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి గబ్రూ నాయక్, జిల్లాస్థాయి అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమలలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

## - 3,600 మందికి అన్న సమారాధన

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 21 ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమల రాణి చిన్నమ్మారావు పేట ,చెరువు వీధిలో 42వ వార్షికోత్సవ గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం జై గణేష్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అన్న సమారాధనకు విశేష స్పందన లభించింది. సుమారు 3,600 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

కమిటీ సభ్యులు మరియు గ్రామస్థుల సహకారంతో ఈ కార్యక్రమంఅత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. ఈకార్యక్రమానికిద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈవో వి.త్రినాథరావు ముఖ్య అతిథిగా విచ్చేసి స్వయంగా భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. వీరితోపాటు



ద్వారకాతిరుమల చెరువు వీధిలో విద్యుత్ కాంతుల్లో స్వామి మండపం

మెట్టపల్లి దుర్గారావు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, గోరంట్ల చంద్రశేఖర్, చిలుకూరి ధర్మ రావు, ఉక్కుర్తి వెంకట్రావు, చిలుకూరి నాగ సుబ్రహ్మణ్యం, చిలుకూరి చంద్రం, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం నిమజ్జనోత్సవం.



భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న ద్వారకాతిరుమల దేవస్థానం ఈవో వి. త్రినాథరావు, తదితరులు

నవరాత్రి ముగింపు వేడుకలను ఈ నెల 25న శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నట్లు జై గణేష్ కమిటీ తెలిపింది. ఆ రోజు స్వామివారిని రకరకాల పూలతో అలంకరించి,చిత్రవిచిత్ర వేషధారణలతో పురవీధుల్లో ఊరేగించి నిమజ్జనం చేయనున్నట్లు పేర్కొన్నారు.

## అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా నరసాపురంలో పావురాల ఎగురవేత

**నరసాపురం సెప్టెంబర్ 21 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**

నరసాపురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమీపంలోని పంజా సెంటర్‌లో అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా పావురాలను ఎగురవేసి శాంతి సందేశాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి చైర్మన్, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, రాష్ట్ర మైనారిటీ సలహాదారు ఎం.ఏ. షరీఫ్, నరసాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. ఎం.ఏ. షరీఫ్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా శాంతి, సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మతాలు, ప్రాంతాలు, వర్గాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ శాంతిమార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. పావురం శాంతికి ప్రతీక అని, అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా పావురాలను ఎగురవేయడం ద్వారా సమాజానికి శాంతి, ఐక్యత,




సౌభ్రాతృత్వం అనే సందేశాన్ని అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇతరులను గౌరవిస్తూ ప్రశాంతమైన సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, శాంతి, సామరస్యం ఉన్నప్పుడే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి పరస్పరం




సహకరించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. యువత శాంతి, సేవ, సోదరభావం వంటి విలువలను ఆచరించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.

నరసాపురం నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖశాంతులతో, సోదరభావంతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాంతికి ప్రతీకగా పావురాలను ఎగురవేసి, ప్రపంచ శాంతి కోసం ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుళ్ళలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 21/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండలంలోని ముగ్గుళ్ళ గ్రామంలో సోమవారం కూటమి నాయకుల ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. రుడా నిధుల నుంచి మంజూరైన రూ. 10 లక్షల గ్రాంట్‌తో ఈ అభివృద్ధి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా కూటమి నాయకులు రూడా చైర్మన్ బొడ్డువెంకటరమణచౌదరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గెడ్డం తిమ్మయ్య, ఒబిలినేని కృష్ణ చైతన్య, రుద్రం నాగేశ్వరరావు, కోరా రాంబాబు, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మట్టాడి వెంకటరమణ, నక్క కిషోర్, కేశవ, పంచాయతీ కార్యదర్శి షేక్ మదీనా బీబీ,




తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని





**జన సముద్రం న్యూస్ ప్రతినిధి పండు బాబు ఏలూరు జిల్లా :**
కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం
సెప్టెంబర్ 21: ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కలిదిండి మండలం చిన్న తాడినాడ గ్రామములో ఉప్పుటేరు వద్ద కొండూరు గ్రామ రైతులు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు.
రైతులు ఎల్నినో సమస్యకు ప్రత్యమ్నాయం అలోచించి ఈ ఎత్తిపోతల పథకాన్ని వారికి వారుగా ముందుకొచ్చి కార్యక్రమం చేయడాన్ని అభినందనలు తెలిపారు.
ఈ సందర్బంగా కామినేని మాట్లాడుతు ఈ ఎత్తిపోతల పథకం గవర్నమెంట్ ద్వారా నిర్మించాటానికి ప్రక్రియను రాష్ట్ర ఐడిసి యమ్ డి తిరుమలరావు ని ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.
అలాగే రైతులపై అధిక ఆర్థిక భారం పడకుండా ఈ ఎత్తిపోతల పథకానికి సబ్సిడీ కరెంటు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఇదే విధంగా మిగిలిన రైతులు కూడా ఇటువంటి ఆలోచనలతో ముందుకొస్తే, ఆహ్వానించి సహకారం అందిస్తామని సూచించారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కోచింగ్ శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి




**- శ్రీవిజేత ఇనిస్టిట్యూట్ వారి ఉచిత శిక్షణ శిబిరం, శ్రీఎలైట్ ఐఏఎస్ అకాడమి ప్రారంభించి ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం సెప్టెంబర్ 21 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
ఆంధ్రప్రదేశ్ లో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు సిద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులు ఉచిత కోచింగ్ శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. సోమవారం భీమవరం త్యాగరాజ భవనం ఎదురుగా శ్రీవిజేత ఇనిస్టిట్యూట్ వారి ఉచిత కోచింగ్ శిక్షణ శిబిరాన్ని, శ్రీఎలైట్ ఐఏఎస్ అకాడమిను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ఈ సందర్బంగా జరిగిన సభలో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఎస్సై, కానిస్టేబుల్స్, గ్రూప్ -1,2, ఆర్ఆర్ బి, ఎస్ఎస్ సి, బ్యాంకుల వంటి కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోసం ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ శిబిరం నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్య ఒక్కటే మన తలరాతను మార్చగలదని, భవిష్యత్ లో వెలుగులు తీసుకొచ్చేది విద్య అని, విద్యలో పోటీతత్వం ఎంతో అవసరమని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ప్రతి అంశంపై పట్టు సాధించాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నస్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. శ్రీవిజేత ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ జి రాము, ప్రిన్సిపాల్ పివి రమణ మాట్లాడుతూ డిగ్రీ క్వాలిఫికేషన్ తో 18 ఏళ్ల నుంచి 42 ఏళ్ల వారికి ఎస్సై, కానిస్టేబుల్స్, గ్రూప్ -1,2, ఆర్ఆర్ బి, ఎస్-ఎస్ సి, బ్యాంకుల వంటి వాటికి ఉచిత కోచింగ్ శిక్షణ అందిస్తున్నామని అన్నారు.
టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, వబిలిశెట్టి రామకృష్ణ, వబిలిశెట్టి శ్రీవేంకటేశ్వర్లు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, ఆకుల కృష్ణ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు,

## నడింపాలెంలో రైతులకు విత్తన గుళికల తయారీపై అవగాహన




**జిల్లా ఇంచార్జి ,జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 21**
అల్లూరి జిల్లా కొయ్యురు ఎల్నినో ప్రభావంతో సాగుకు ఆలస్యం అవుతున్న పరిస్థితుల్లో రైతులు సమయాన్ని ఆదా చేసుకునేందుకు విత్తన గుళికల తయారీ విధానంపై కొయ్యూరు మండలం నడింపాలెం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ (ఏపీసీఎన్ఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు విత్తన గుళికలను తయారు చేసే విధానాన్ని అధికారులు, సిబ్బంది వివరించారు.విత్తన గుళికలను ముందుగానే తయారు చేసుకుని వర్షాలు కురిసేలోపు పొలాల్లో వేసుకోవడం ద్వారా వర్షం పడిన అనంతరం విత్తనాలు మొలకెత్తేలా చేయవచ్చని అధికారులు తెలిపారు. దీనివల్ల విత్తనాలు వేయడంలో సమయం ఆదా కావడంతో పాటు సాగు పనులను ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. శివరామ ప్రసాద్, ఏపీసీఎన్ఎఫ్ మండల యూనిట్ ఇన్చార్జి శ్రీనివాస్, ఎంపీఈఓ మాధవి, విఏఏ లోకలక్ష్మి, ఐసీఆర్పీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## సాగర్ లో రూ.3 కోట్లతో నూతన బీటీ రోడ్ల నిర్మాణం

### రహదారుల పనులను పరిశీలించిన ఎస్ ఈ రమేష్




**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 21**
విజయపురిసౌత్: మాచర్ల మండలం విజయపురిసౌత్ లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృషి తో రూ.కోట్లతో నిర్మిస్తున్న నూతన రహదారుల పనులను జలవనరుల శాఖ ఎన్ఎస్పీ లింగంగుంట్ల సర్కిల్ ఎస్ ఈ రమేష్ సోమవారం పరిశీలించారు.స్థానికసాగర్ మెయిన్ కెనాల్,ఎయిర్ పోర్ట్,అంబేద్కర్ సెంటర్ నుంచి డౌన్ మార్కెట్ వద్ద నూతన బీటీ రహదారులను నిర్మిస్తున్నారు.మొత్తం 15 వర్కులు రూ.3 కోట్లతో
జరుగుతున్నట్లు ఎస్ ఈ రమేష్ తెలిపారు. విజయపురిసౌత్ లో నూతనంగా నిర్మిస్తున్న ముస్లిం మైనారిటీల షాదీఖానా,ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాలకు స్థలాలను ఆయన పరిశీలించారు.
సోమవారం మాచర్ల పట్టణంలో కలెక్టర్,ఎమ్మెల్యే జులకంటి నేతృత్వంలో ఏర్పాటు చేసిన మెగా గ్రీవెన్స్ లో ఎన్ఎస్పీ కి సంబంధించిన ఫిర్యాదులపై కాలనీ లో పరిశీలన జరిపినట్లు ఎస్ ఈ తెలిపారు.సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.కాగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి చొరవతో గత ఏడాది రూ.7 కోట్లతో విజయపురిసౌత్ లో నూతన రహదారులు నిర్మించి 70 ఏళ్ల నాటి మత్యకారుల కళ ను నెరవేర్చిన విషయం తెలిసిందే.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కాలనీ డి ఈ స్వరూప రాణి,మురళీధర్,జే ఈ లు హిమబిందు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో అభివృద్ధి జాతర





**- ఒకే రోజు రూ.53.25 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రులు ఆనం, నారాయణ, పార్థసారథి**
**- టిడ్కో కాలనీల్లో రాష్ట్రంలో మొట్టమొదటి శ్రీవారి ఆలయ ప్రారంభంతో ఆధ్యాత్మిక శోభ**
**- మరో రూ.29 కోట్ల ఆత్మకూరు పట్టణ మౌలిక వసతుల పనులకు ముందడుగు**
**- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల శ్రీవాణి ఆలయాల నిర్మాణం : ఆనం**
**- రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో కాలనీల్లో ఆలయాల నిర్మాణం : మంత్రి నారాయణ**
**- యువతకు 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం: మంత్రి పార్థసారథి**

**నెల్లూరు, సెప్టెంబర్ 21: జనసముద్రం జిల్లా ప్రతినిధి**
ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రస్థానంలో సోమవారం మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సారథ్యంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల పండుగలో భాగంగా ఒకే రోజు రూ.53.25 కోట్ల విలువైనవివిధఅభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయి. అదేవిధంగా ఆత్మకూరు పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి మరో రూ.29 కోట్ల పనులకు కూడా ముందడుగు పడింది.
రాష్ట్ర మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథితో పాటు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తదితరులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ఘనస్వాగతం పలికారు.
ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రూ.45 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు పైలాన్ను మంత్రులు ఆవిష్కరించారు. పలు కీలక పనులకు శంకుస్థాపనలు చేసి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని మంత్రులు ప్రారంభించారు. భారీగా కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొనడంతో ర్యాలీ కోలాహలంగా సాగింది.
టిడ్కో కాలనీలో శ్రీవారి ఆలయ ప్రారంభం
ఆత్మకూరు టిడ్కో గృహ సముదాయంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా రూ.75 లక్షలతో నిర్మించిన శ్రీ కోదండరామస్వామి ఆలయాన్ని మంత్రులు, ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. మహాకుంభాభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాలతో టిడ్కో కాలనీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 5,000 ఆలయాల నిర్మాణ లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 2,000 ఆలయాల పనులు ప్రారంభమయ్యాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. మరో 1,000 ఆలయాలకు ప్రణాళిక సిద్ధమవుతోందని చెప్పారు. ఈ లక్ష్యంలో భాగంగా ఆత్మకూరు టిడ్కో కాలనీలో నిర్మించిన ఆలయం పూర్తయిందని పేర్కొన్నారు.
టిడ్కో వాసులకు తాగునీటి సమస్యకు పరిష్కారం
టిడ్కో కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నుడా నిధులతో రూ.1 కోటి విలువైన పైప్లైన్ పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. పాత పైప్లైన్ల కారణంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి ఆనం తెలిపారు.
విద్యుత్ సబ్స్టేషన్లకు శంకుస్థాపన
పెరుమాళ్లపాడు, అన్నారెడ్డిపాళెంమక్తాపురం ప్రాంతాల్లో సుమారు రూ.7 కోట్లతో నూతన విద్యుత్ సబ్స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపనలు జరిగాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

**ఆత్మకూరుకు మరో రూ.29 కోట్ల అభివృద్ధి**

ఆత్మకూరు మున్సిపాలిటీ పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో రూ.29 కోట్లు మంజూరు చేశారని మంత్రి ఆనం తెలిపారు. సెప్టెంబర్ 22న కుప్పం నుంచి ముఖ్యమంత్రి వర్చువల్గా ఈ పనులకు శంకుస్థాపన చేయనున్నారని వెల్లడించారు.
మినీ బైపాస్ రహదారిని సింగిల్ లేన్ నుంచి నాలుగు లేన్ల రహదారిగా విస్తరించినట్లు మంత్రి ఆనం తెలిపారు. సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.

**185 కుటుంబాలకు రూ.1.46 కోట్ల సీఎంఆర్ఎఫ్**

అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమానికి కూడా ప్రాధాన్యం ఇస్తూ 185 కుటుంబాలకు రూ.1.46 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు పేర్కొన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో కాలనీల్లో ఆలయాల నిర్మాణం : మంత్రి నారాయణ
టిడ్కో ఇళ్ల నిర్మాణానికి గతంలో చేపట్టిన చర్యలను వివరిస్తూ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం జరుగుతున్న 163 ప్రాంగణాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో ఆలయాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. టిడ్కో ఇళ్ల పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు గృహప్రవేశాలు చేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.
ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.29 కోట్ల నిధులు మంజూరయ్యాయని, అమృత్ 2.0 కింద పనులు చేపట్టి ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ ద్వారా నదీజలాలు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ తెలిపారు.
యువతకు ఉద్యోగాలు, పరిశ్రమలపై దృష్టి: మంత్రి పార్థసారథి
రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించి పరిశ్రమల ఏర్పాటుతో స్థానికంగానే యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పోలవరం, వెలుగొండ తదితర ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

**అభివృద్ధి బాటలో ఆత్మకూరు**

ఒకే రోజు రూ.53.25 కోట్ల విలువైన అభివృద్ధి పనులు, మరో రూ.29 కోట్ల పట్టణ మౌలిక వసతుల పనులకు ముందడుగు, టిడ్కో కాలనీలో శ్రీవారిఆలయప్రారంభం,తాగునీరువిద్యుత్రహదారుల అభివృద్ధి, 185 కుటుంబాలకు రూ.1.46 కోట్ల సీఎంఆర్ఎఫ్ సహాయం వంటి కార్యక్రమాలతో ఆత్మకూరులో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగాయి.
మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నుడా చైర్మన్, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దేవినేని జోగీ రమేష్ లపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలి

### - రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమ రా..

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 21:**
మెగా డీఎస్సీ పై పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ కు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న గొడ్డలి పార్టీ నేతలపై అలాగే సోమవారం స్పోర్ట్స్ కోట లో ఎంపికైన ఉపాధ్యాయులపై రౌడీ మూకలతో దాడి చేయించిన మాజీ మంత్రి జోగి రమేష్ దేవినేని అవినాష్ లపై వెంటనే రౌడీషీట్లు ఓపెన్ చేయాలని రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడు కొమ రా వెంకట నరసయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్పోర్ట్స్ కోట లో ఎంపికైన ఉపాధ్యాయులు తాము అన్ని విధాల అర్హత కలిగిన స్పోర్ట్స్ సర్టిఫికెట్లతోనే మెగా డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందామని ఆ సర్టిఫికెట్లను బహిరంగంగా ప్రదర్శిస్తూ డ్రాప్ కార్యాలయం ఎదుట చేస్తున్న ప్రదర్శన పై రౌడీ మూకలతో జోగి, దేవినేని దాడి చేయించడం గొడ్డలి పార్టీ



దుర్మార్గానికి పరాకాష్ట అన్నారు. రాష్ట్రంలో పలు పట్టణాల్లో వేలాదిమంది మెగాడీఎస్సి లో ఉద్యోగాలు పొందిన టీచర్లు రోడ్లెక్కి వైయస్సార్ పార్టీ దుర్మార్గపు దుష్ప్రచారాన్ని దుయ్యపెట్టిన కూడా ఆ పార్టీకి సిగ్గు రాలేదన్నారు. రాష్ట్రంలో అనేక తప్పుడు ప్రచారాలతో గొడ్డలి పార్టీ పదేపదే చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని రాష్ట్రంలోని విద్యావంతులు ప్రజాస్వామ్యవాదులు బహిరంగంగా విమర్శిస్తున్నా గొడ్డలి పార్టీ నాయకులకు బుద్ధి రాలేదన్నారు. నేడు స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులకు మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి ప్రభుత్వం తరపున తగిన విధంగా భరోసా ఇవ్వడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారనీ అన్నారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఇప్పటివరకు 14 డీఎస్సీలు జరుగుగా అందులో 9 డిఎస్సీ ల నుంచి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం సుమారు రెండు లక్షల మంది నిరుద్యోగులకు,అర్హత కలిగిన వారికి ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అని ప్రకటించి కార్యాచరణలో జగన్ రెడ్డి చేతులెత్తేసి నేడు తెలుగుదేశం ప్రభుత్వంపై విష ప్రచారానికి దిగుతున్నారని విమర్శించారు. ప్రసారమధ్యమాలలో తప్పుడు ప్రచారం చేసే గొడ్డలి పార్టీ నాయకులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కొమరా వెంకట నరసయ్య విజ్ఞప్తి చేశారు .

## జాతీయ రహదారి 216 పై మట్టి మాఫియా కన్ను

**- పట్టించుకోని సంబంధిత అధికారులు.**
**- ఆందోళనలో స్థానికులు, ప్రయాణికులు**
**- జాతీయ రహదారి ప్రయాణానికా లేక మట్టి మాఫియా డంపింగ్ కా అనే స్పష్టత లేక సందిగ్ధం నెలకొన్నది**




**మొగల్తూరు సెప్టెంబర్ 21**
**పశ్చిమగోదావరి జిల్లా జనసముద్రం ప్రతినిధి**
మొగల్తూరు జాతీయ రహదారి 216 పై కుళాయి చెరువు వద్ద మట్టి మట్టి డంపింగ్ స్థానిక ప్రజలను ప్రయాణికులను కలవరపెడుతుంది. జాతీయ రహదారి పై మట్టి మాఫియా ఆగడాలు హద్దులు మీరుతున్నాయా అనే కోణంలో సందేహాలు రేకెత్తిస్తున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి సమీపంలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిగితే రహదారి భద్రతతో పాటు పరిసర ప్రాంతాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో మట్టి తరలింపు వాహనాల రాకపోకలపై కూడా అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. కుళాయి చెరువు పరిసరాల్లో జరుగుతున్న మట్టి అక్రమ డంపింగ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది అధికారులు పట్టి పట్టినట్లు వ్యవహరిస్తే భవిష్యత్తులో మంచినీళ్ల కుళాయి కనుమరుగయ్యే అవకాశం ఉందని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మట్టి తరలింపుపై సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అనుమతులు లేకుండా పనులు జరుగుతున్నట్లయితే బాధ్యులపై తగు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు ప్రయాణికుల కోరుతున్నారు.

## కుంకుమపువ్వు సాగుకు ప్రైవేటు ప్రాజెక్టు కోసం భూకేటాయింపుపై ఆదివాసుల ఆందోళన

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 21**

అల్లూరి జిల్లా చింతపల్లి, మండలం కుంకుమపువ్వు సాగు కోసం 30 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై ఆదివాసి గిరిజనులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సాగులో ఉన్న రైతుల అంగీకారం తీసుకోకుండా, గ్రామ పీసా కమిటీ తీర్మానం లేకుండానే మండల పీసా కమిటీ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపడం అన్యాయమని ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి ఆరోపించారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ పరిధిలోని చెరువు వీధి గ్రామంలో ఈ వ్యవహారం చోటుచేసుకున్నట్లు ఆయన తెలిపారు. సుమారు 50 సంవత్సరాలుగా ఐటీడీఏ భూముల్లో 23 గిరిజన కుటుంబాలు సుమారు 20 ఎకరాల్లో వివిధ పంటలు, మరో 10 ఎకరాల్లో కాఫీ, మిరియాల సాగు చేస్తూ జీవనోపాధి పొందుతున్నాయని పేర్కొన్నారు.





ఈ భూములను కుంకుమపువ్వు సాగు ప్రాజెక్టుకు కేటాయిస్తే రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాగులో ఉన్న రైతుల అంగీకారం లేకుండా పీసా కమిటీ ఎలా తీర్మానం చేసిందని ప్రశ్నించారు.

గ్రామస్థుల అభిప్రాయాలు, సాగుదారుల హక్కులను పరిగణనలోకి తీసుకోకుండా భూమిని ఇతర అవసరాలకు కేటాయించడం వల్ల రైతుల జీవనోపాధి దెబ్బతింటుందని తెలిపారు. కుంకుమపువ్వు సాగు కోసం 30 ఎకరాల భూకేటాయింపు నిర్ణయాన్ని రైతులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని చెప్పారు.సాగు చేస్తున్న రైతులతో చర్చించి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఏదైనా నిర్ణయం తీసుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది. రైతులకు న్యాయం జరిగే వరకు భూకేటాయింపు ప్రక్రియను నిలిపివేయాలని, లేకపోతే ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని సాగిన చిరంజీవి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పీసా కమిటీ సభ్యులు, గిరిజన సంఘం నాయకులు, రైతులు గుంట గురు, కొర్ర బలరాం, వంతల సోనాదొరా, వంతల సైత్, కొర్ర సూరిబాబు, వంతల రాజబాబు, కొర్ర గాసిరాం, సాలెపు సత్యబాబు, వంతల మోహన్, వంతల కృష్ణ, వంతల దున్ను, గుంట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా

### 29 మంది లబ్ధిదారులకు రూ 36 లక్షల 27 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం సెప్టెంబర్ 21 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ఖరీదైన వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం ఎంతో అండగా నిలుస్తోందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం 29 మంది లబ్ధిదారులకు రూ 36,27,500 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తుందని, ఇప్పటి వరకు భీమవరం నియోజక వర్గంలో 1060 మందికి రూ 8,44,15,406 లను అందించామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అత్యవసర వైద్య అవసరాలకు తక్షణ సహాయం అందించడం ద్వారా అనేక కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామన్నారు. ప్రజల ఆరోగ్యం , సంక్షేమం ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమన్నారు. ప్రభుత్వ భవిష్యత్తులో కూడా అవసరమున్న ప్రతిఒక్కరికి ప్రభుత్వం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్థసారధి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మెరగని నారాయణమ్మ, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షబీనా బేగం, ఎఎంసి మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగ రాజు, జనసేన నాయకులు వబిలిశెట్టి రామకృష్ణ, బిజెపి పట్టణ అధ్యక్షులు వబిలిశెట్టి ప్రసాద్ రావు, జనరల్ సెక్రటరీ గాదంశెట్టి వెంకటేశ్వరరావు, ఎం రాంబాబు, ఆకుల కృష్ణ, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిని చేరిన నెహ్రూ నగర్ గణనాథుడు

**లక్కిరెడ్డిపల్లి:జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 21**

- సమృద్ధిగా వర్షాలు కురవాలి
- రైతులు సుభిక్షంగా ఉండాలి. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి







వినాయక చవితిని పురస్కరించుకుని లక్కిరెడ్డిపల్లి మండలంలోని మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్ ఏడు రోజుల పాటు పూజలు అందుకున్న ధననాథుడు గంగమ్మ ఒడిని చేరాడు ఊరి ప్రజల ఆహ్వానం మేరకు గణనాథుడికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా నిశ్చల్ నాగిరెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

వినాయక చవితి పండుగను ప్రజలందరూ ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన కోరారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు.

స్వామి వారి లడ్డూ వేలం పాట
కావలి రామకృష్ణయ్య 45000, స్వామివారి పంచటవల్, జానకిడు చక్రపాణి 9500, స్వామి వారి పండ్లు చెరుకులు, సుంకర వెంకటరమణ 10500
స్వామివారి ప్లేటు కలిచశీ చెంబు, జానకిడు రెడ్డయ్య 16000, నెహ్రూ నగర్ స్వామి వారికి వేలం పాట మొత్తం 81000,ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్, గంగమ్మ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, రవిశంకర్, కావలి ఆంజనేయులు, కట్టమీద ఆంజనేయులు, జానకిడు నాగసాయి, గంటా వెంకటకృష్ణ, సుంకర వెంకటరమణ, జానకిడు బాలు, గంట ఉమాపతి, కావాలి రామకృష్ణ, జానకి
ఆంజనేయులు, జానకిడి చక్రపాణి, జానకి రెడ్డెయ్య, వట్టికాళ్ల రమణ, కావలి కిషోర్, గంటా నాగార్జున, జానకిడి హరినాద్,టీడీపీ నాయకులు, కార్యకర్తలు నెహ్రూ నగర్ గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు!

- **ఒకేషనల్ (ట్రైనర్) టీచర్ కొరటా భాస్కర్ రాజు (ఆటో మొబైల్ ఇంజనీరింగ్)**
- **మహీంద్రా ట్రాక్టర్ షోరూమ్, స్కిల్‌హబ్ పరిశ్రమల్లో విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన !**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, గురజాల, సెప్టెంబర్ 21:**

వృత్తి విద్యా కోర్సులు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో మెరుగైన ఉపాధి, కెరీర్ అవకాశాలకు బాటలు వేస్తాయని ఏపీ మోడల్ స్కూల్ గురజాల పీఎంశ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. ఉషశ్రీ అన్నారు.

నైపుణ్య శిక్షణలో భాగంగా పాఠశాలలో ఐటీ, ఆటోమోటివ్, వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులు మహీంద్రా ట్రాక్టర్ షోరూమ్, మాచర్ల స్కిల్‌హబ్ పరిశ్రమలను సందర్శించారు.






ఈ సందర్భంగా ఆయా సంస్థల ప్రతినిధులు విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, పని విధానం, పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలు, భవిష్యత్తులో అందుబాటులో ఉండే కెరీర్ అవకాశాలను ప్రత్యక్షంగా వివరించారు.

పరిశ్రమలను ప్రత్యక్షంగా సందర్శించడం ద్వారా పుస్తకాల్లో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అవగాహన చేసుకునే అవకాశం విద్యార్థులకు లభించింది. నైపుణ్యాలను పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలనిపాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు తులసిప్రసాద్,డి.సాంబశివరావు, పి శ్రీనివాసరావు, లక్ష్మీ, స్వరూప, విజయలక్ష్మీ, వృత్తి విద్యా ఉపాధ్యాయులు కొరటా భాస్కర్ రాజు, కడియం రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్



- మౌలానా అబుల్ కలామ్ స్కూల్లో విద్యార్థులకు స్టీల్ కంచాలు, గ్లాసులు అందించిన ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం సెప్టెంబర్ 21 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అని, భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, విద్యకే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం 19వ వార్డులోని మౌలానా అబుల్ కలామ్ స్కూల్లో సోమవారం దాతల సహకారంతో 145 మంది విద్యార్థులకు స్టీల్ కంచాలు, గ్లాసులు, వాటర్ డ్రమ్ లను ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి పిల్లలను చదివిస్తున్నారని, వారు తలదించుకునేలా ఎప్పుడూ ప్రవర్తించవద్దని, తల ఎత్తుకునేలా భవిష్యత్ ను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఆటలు, పాటలు, చదువు ఏదైనా కష్టపడాలని, దేశభక్తి, దైవభక్తి, పెద్దలంటే గౌరవం, సమాజం పట్ల బాధ్యత, మహిళలను గౌరవించడం, ఇవన్నీ ఉంటే మీరు విజేతలవుతారన్నారు. అనంతరం విద్యార్థులకు స్టీల్ కంచాలు, గ్లాసులు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షబీనా బేగం, స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాబాజీ సాహెబ్, వబిలిశెట్టి రామకృష్ణ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, దాతలు కుమార్ వరప్రసాద్, వైఏఎస్ఎస్ఆర్ ఆంజనేయులు, నసీమా బేగం కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరు కలసి కట్టుగా పనిచేయండి: యనమల మదన్ మోహన్





**లక్కీరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 21**

స్థానిక సంస్థలు ఎన్నికల నేపద్యంలో పాలెం గొల్లపల్లి మరియు బి ఎర్రగుడి గ్రామం కి సంబంధించి టిడిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలతో లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి అందరు కలసి కట్టుగా పనిచేసి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూసించిన అభ్యర్థిని గెలిపించాలని సూచించారు

సమావేశంలో యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ... గ్రామంలో చేసిన అభివృద్ధిని,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత టీడీపీ నాయకులు, కార్యకర్తల మీద ఉందని మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత విభేదాలను, వర్గ విభేదాలను, కుల విభేదాలను పక్కనపెట్టి పార్టీ కోసం, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ ఒక కుటుంబం లా పనిచేసి,మన మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక ప్రణాళిక బద్ధంగా వ్యూహాత్మకంగా ముందుకెళ్లి టిడిపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి,గ్రామ అభివృద్ధిని మెరుగు పరుచుకోవాలని యనమల మదన్ మోహన్ పేర్కొనడం జరిగింది

ఈ కార్యక్రమంలో పాలెం గొల్లపల్లి మరియు బి ఎర్రగుడి గ్రామం టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది

## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### రామాపురంలో ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు ఆనం, నారాయణ

**నెల్లూరు : సెప్టెంబర్ 21, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉదయగిరి నియోజకవర్గ పర్యటన ఈనెల 29న ఖరారయ్యే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి.

ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామాపురంలో నిర్వహించనున్న జీ రామ్ జీ పల్లెపండుగ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొననున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను సోమవారం మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ రాజు, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజితా వేజెండ్ల పరిశీలించారు.

రామాపురంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించిన మంత్రులు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యటనకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.

అనంతరం కోకూరువారిపల్లిలో ముఖ్యమంత్రి ప్రారంభించనున్న గోశాల వద్ద జరుగుతున్న పనులను మంత్రులు, అధికారులు పరిశీలించారు. పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

సభా ప్రాంగణం వద్ద అధికారులు, టీడీపీ ముఖ్య



నేతలతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖలకు అప్పగించిన బాధ్యతలు, ఏర్పాట్ల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు.

భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పర్యవేక్షించాలని మంత్రులు స్పష్టం చేశారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram